


# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22nd ANNIVERSARY





శనివారం 10-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 172 రూ॥ 6.00


# దళిత డాక్టర్ డిఎంఅండ్ హెచ్ ఓ కావొద్దా!






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- నిజాయితీ అధికారి ఆనంద్ మీద నిందలా!
- దళిత వర్గ కులమే ఆనందకు శాపమా!?
- డాక్టర్ ఆనంద్ కుర్చీలో కుదురుగా కూర్చోక ముందే కంప్లైంట్లా?







## డాక్టర్ ఆనంద్ వచ్చి మూడు నెలలు కాకముందే కుట్రలా!?

- మళ్ళీ అగ్రకుల డాక్టరే రావాలా!?
- దళిత డాక్టర్లంటే అంత అలుసా!
- డి ఎం అండ్ హెచ్ ఓ కుర్చీలో కూర్చొని వంద రోజులు కూడా కాలేదు!
- అప్పుడే డాక్టర్ ఆనంద్ మీద నిందలు మొదలు పెట్టారు?
- ఆకాశ రామన్న ఉత్తరానికి ఆఘ మేఘాల మీద స్పందించిన అధికారులు?
- ముందు వెనుక ఆలోచించ కుండా మేడ్చల్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో విచారణ చేపట్టారు?
- డిఎంఅండ్ హెచ్ ఓ కార్యాలయం లో ఫైల్లు మాయ మయ్యాయని మెయిల్ పిర్యాదు అంటున్నారు?
- గతంలో ఇదే జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ మీద పిర్యాదుల మీద పిర్యాదులొచ్చాయి?
- పత్రికల్లో పుంఖాను పుంఖాలుగా వార్తలొచ్చాయి?
- అనేక ప్రయివేట్ ఆసుపత్రులను అప్పటి వైద్యాధికారి వేధించినట్లు సాక్ష్యాలు వున్నాయి?
- ఆడియో, వీడియో సాక్ష్యాలు కూడా అధికారులకు అందాయి?
- కానీ అధికారులు అప్పుడు స్పందించింది లేదు?
- కోట్లాది రూపాయలు వసూళ్లు చేసినట్లు మీడియా లో కథనాలు అనేకం వచ్చాయి?
- పిర్యాదుల వెల్లువ పెరిగడం తో తప్పని పరిస్థితుల్లో గత డిఎం అండ్ హెచ్ ఓను తప్పించారు?
- అగ్రకుల ఆధిపత్యమే అంతటా సాగాలా!?
- దళిత అధికారులను చూసి అగ్రకుల అధికారులు ఓర్వలేరా!?
- దళిత అధికారులు బాధ్యాతాయుత స్థానాల్లో వుంటే భరించలేరా?
- దళిత అధికారులు ఉన్నత స్థానాలలో ఉంటే ఓర్చుకోలేరా?
- దళిత అధికారులు కీలకమైన స్థానాలకు చేరుకుంటే కిందకు లాగే ప్రయత్నం చేస్తుంటారా?
- దళిత అధికారులను నెగల కుండా చేస్తారా? పగ పట్టినంత పని చేస్తారా?
- అగ్ర కుల అధికారులు ఎన్ని తప్పులు చేసినా చూసి చూడనట్లు వదిలేస్తారు?
- దళిత అధికారులు ఉన్నత స్థానం లో వుంటే కళ్ళలో నిప్పులు పోసుకుంటారు?
- దళిత అధికారుల తప్పు లేకున్నా ఇరికించాలని చూస్తారు.?
- వృత్తి దర్మం ఎంత బాధ్యతగా దళిత అధికారులు నిర్వర్తించినా బజారుకీడ్చాలని చూస్తారు?
- డాక్టర్ ఆనంద్ వచ్చి మూడు నెలలు కాలేదు?
- అప్పుడే కుట్రలు అగ్రకుల అధికారులు మొదలు పెట్టారు?
- విచారణ అధికారికి విచారణ సమయం లో పదే పదే ఫోన్ చేసిన వాళ్ళు ఎవరు?
- డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఫైళ్ళ ఆనవాళ్లు విచారణ అధికారికి చెప్పిన వారు ఎవరు?
- కార్యాలయం లో ఏ బీరువాలో ఏముందో పదే పదే విచారణ అధికారికి ఫోన్ చేసి చెప్పిందేవరు?
- డాక్టర్ ఆనంద్ ను తప్పించి మళ్ళీ ఆ కుర్చీలోకి రావాలని చూస్తున్నదెవరు?
- కింది స్థాయి అధికారులు కూడా మళ్ళీ ఎవరు రావాలని కోరుకుంటున్నారు!?

**హైదరాబాద్, నేటిధాత్రి:** సమాజం తీరు మారదా? అగ్ర కుల అహంకారాలు మారవా? వ్యవస్థలో ఉన్నత విద్యలు చదువుకొని, అగ్ర స్థానంలో వుంటే అగ్ర కులాలు అంగీకరించవా? ఇది ఏ ఒక్క వ్యక్తి సమస్యో కాదు. మన సమాజంలో చాల మంది దళితులు, బడుగులు అనుభవిస్తున్న సందర్భాలే అని చెప్ప క తప్పదు. ముఖ్యంగా ప్రభుత్వంలో కీలక స్థానంలో వున్న వారికి కూడా ఉద్యోగపరమైన ఇబ్బందులు తప్పని సమాజంలో వున్నామా?


12 లో


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



22ND ANNIVERSARY
# నేటిధాత్రి ®
తెలుగు వార్తా పత్రిక



శనివారం 10-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 172 రూ॥ 6.00





# A Friend to All... A Champion of the Underprivileged!






If someone approaches him calling him "Anna" and seeks help, he stands by them.

He has dedicated himself to serving the poor and supporting those in need.

In Khairatabad, the name Pallapu Govardhan is familiar to people across communities.

He is regarded as a leader who maintains cordial relations with people across political affiliations and extends support beyond party lines.

He has been actively involved in numerous social service programmes and has worked for the welfare and development of people living in the local settlements.

Pallapu Govardhan is popularly known as "Pallanna" among the people. Supporters describe him as a humanitarian who has helped provide shelter and assistance to manyeconomically disadvantaged families, including poor families from upper-caste communities.

He is portrayed as a leader who has brought positive change into the lives of many people through his personal efforts and social service.

His supporters say that if he enters electoral politics as a public representative, he would remain equally accessible and committed to protecting the interests of the people.

## "The Poor Are My Strength, My Support and My Courage"




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**Hyderabad, Neti Dhathri:**
"People belonging to any caste who are poor are my people. They are my strength and my support. They are my courage and my determination. They are the reason behind my struggle. "I will stand up for you. I will face anyone for your sake and fight for your welfare. I will work for the well-being of the poor and stand with them whenever they need me.
"We have lived through difficult times under the Nizam's rule. We survived through hard work and sweat. For a long time, we trusted leaders who came from Andhra. They made us work for them but eventually left us behind. "The time has come to stop standing with folded hands before the houses of political leaders. When we stand at the doorstep of our own homes, our problems should be resolved. I am here for that. I will work for you. "For generations, we carried someone else's palanquin. From now on, let us carry our own palanquin. Let us develop our own settlements. Let us question leaders who make empty promises." These were the remarks attributed to Pallapu Govardhan, who is described by his supporters as a leader of the poor in the Khairatabad constituency, during an interaction programme organised at the request of local residents.

### A Leader Who Understands the Value of Hard Work

People may have personal ambitions and aspirations, but only a few dedicate their lives to public service as a mission. Supporters describe Pallapu Govardhan as one such individual. They portray him as a social worker and public figure who understands the value of hard work and the struggles of ordinary people. "He is not a leader who merely knows the comforts of life. He knows the value of a drop of sweat. He understands hardship. He understands the problems faced by ordinary people. "He lives among the people, stands with them and works for them. He cares about their welfare and has dedicated his life to serving them. "He has grown through hard work and has stood by people whose lives depend on their daily labour." According to his supporters, this is why Pallapu Govardhan enjoys considerable affection and respect among sections of the local population.

### Standing With People Beyond Political Lines

Supporters describe Govardhan as someone who has become close to people from different sections of society and as a person who seeks cooperation from different political parties for resolving public issues rather than working exclusively for one political party. His stated objective, according to the article, is to address people's problems and work for their welfare. Through his social-service activities, he has organised several programmes aimed at helping disadvantaged communities. His supporters say that his efforts have extended to health-related assistance, financial support and other forms of social welfare. The article portrays him as someone who focuses on helping people overcome their difficulties, regardless of whether the issue is small or significant.

### Support Across the Settlements of Khairatabad

The article states that Pallapu Govardhan has built a strong presence among residents across the settlements of the Khairatabad constituency.
It describes him as someone who has supported families in different ways and worked for social justice and community development.
One of the areas highlighted is housing support for economically disadvantaged families. According to the article, Govardhan has helped provide shelter to many people who migrated from rural parts of Telangana to Hyderabad in search of livelihoods and struggled without adequate housing. The article claims that his efforts have benefited thousands of families and that many residents continue to remember the assistance they received. "Call him Pallanna, and he will come," is how his supporters describe his accessibility and willingness to respond to people's problems.

### People Urge Him to Enter Politics

The article says that although Pallapu Govardhan had not previously entered electoral politics, people who benefited from his social-service activities have been encouraging him to become a public representative.
According to the article, local residents believe that his work could have a broader impact if he entered politics and formally represented them. This support was reportedly reflected in the large turnout at a recent gathering organised by Govardhan. The article states that local residents themselves encouraged him to organise the meeting and expressed their desire to see him emerge as their political representative. Supporters reportedly told him that they would stand together if he contested the Assembly election from Khairatabad and would support him regardless of which political party he represented.
The article further portrays Govardhan as a leader who enjoys significant goodwill among sections of the public and suggests that he could contest independently as well.
According to his supporters, if any political party gives him a ticket to contest from the Khairatabad constituency, they believe he would receive strong public support.
Ultimately, the article presents Pallapu Govardhan as a social worker who has built his public image through direct engagement with people, assistance to disadvantaged families and community-oriented activities, and whose supporters now want him to take the next step into electoral politics.




# నేటిధాత్రి®

నిష్పక్షపాత నిర్భయ నిజాలు

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

శనివారం 10-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 172 రూ॥ 6.00












# ఇక అధికారుల వంతు

## రూ.9.41 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు




# సివిల్ సప్లై శాఖలో అవినీతి అధికారుల ఏరివేత షురూ



- పౌరసరఫరాల శాఖ అధికారిపై "ఏసీబీ" పంజా
- ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్‌లలో ఒకేసారి ఏడు చోట్ల సోదాలు
- భారీగా విల్లాలు, ప్లాట్లు, వ్యవసాయ భూములు, బంగారం స్వాధీనం
- బినామీ పేరిట రైస్ మిల్లు కొనుగోలుపై కొనసాగుతున్న ఆరా




నేటిధాత్రి ,హైదరాబాద్.

అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ సంపాదనకు అలవాటుపడిన అవినీతి తిమింగలాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కొరడా ఝుళిపించింది. అక్రమ మార్గాల్లో కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టారన్న పక్కా సమాచారంతో పౌరసరఫరాల శాఖ అధికారిపై శుక్రవారం ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టింది. ప్రస్తుతం మహబూబాబాద్‌లో జిల్లా మేనేజర్ (ఆర్డీవో క్యాడర్)గా పనిచేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్) వి. నరసింహారావుపై ఆదాయానికి మించిన ఆస్తుల (డీఏ) కేసు నమోదైంది. గతంలో ఖమ్మం కలెక్టరేట్‌లో పనిచేసిన కాలంలో ఆయన తీవ్ర అవినీతి, అక్రమాలకు పాల్పడి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. దీంతో అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన అధికారులు, శుక్రవారం నరసింహారావుతో పాటు ఆయన బంధువులు, సన్నిహితులకు చెందిన మొత్తం 7 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు.

**బయటపడ్డ స్థిర, చర ఆస్తుల వివరాలు:**

ఈ సోదాల్లో ప్రభుత్వ రికార్డుల (డాక్యుమెంట్) ప్రకారమే సుమారు రూ. 9.41 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ పదుల కోట్లలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీగా ప్లాట్లు, విల్లాలు: ఖమ్మం జిల్లా పరిధిలోని బల్లేపల్లి, రఘునాథపాలెం, వెలుగుమట్లలో అధికారి, ఆయన భార్య పేరిట ఉన్న 1,230 చదరపు గజాల విస్తీర్ణంగల 5 ఓపెన్ ప్లాట్లను గుర్తించారు. అలాగే ఖమ్మం కవిరాజ్ నగర్‌లో జీ+2, జీ+4 అంతస్తుల రెండు భారీ ఆర్‌సీసీ భవనాలు, హైదరాబాద్ ఎల్బీనగర్ బైరమల్‌గూడ సాగర్ ఎన్‌క్లేవ్‌లో జీ+2 అంతస్తుల విల్లా ఉన్నట్లు కనుగొన్నారు. వీటి రిజిస్ట్రేషన్ విలువే రూ. 1.58 కోట్లకు పైగా ఉంది. ఎకరాల కొద్దీ వ్యవసాయ భూములు: సూర్యాపేట జిల్లా కల్మల చెరువు వద్ద 1.08 ఎకరాలు, మోతె మండలం సిరికొండ పరిధిలో 21.3 ఎకరాలు, నామవరం పరిధిలో అధికారి, ఆయన మామ పేరిట చెరో 5.31 ఎకరాల చొప్పున భారీగా భూములు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఇందులో ఒక్క సిరికొండ భూమి అగ్రిమెంట్ విలువే రూ. 6.54 కోట్లు ఉండగా, నామవరం భూముల అగ్రిమెంట్ విలువ రూ. 3.85 కోట్లకు పైగా ఉందని తేలింది.

వాహనాలు, బంగారం, నగదు: అధికారి నివాసంలో సోదాలు నిర్వహించగా.. హ్యుందాయ్ క్రెటా కారు, టీవీఎస్ జూపిటర్, హోండా యాక్టివా ద్విచక్ర వాహనాలతో పాటు రూ. 33.48 లక్షల విలువైన గృహోపకరణాలు లభించాయి. అంతేకాకుండా 360 గ్రాముల బంగారం, 331 గ్రాముల వెండి ఆభరణాలు, రూ. 15,600 నగదును సీజ్ చేశారు.

**బినామీ పేరిట రైస్ మిల్లు?**

పౌరసరఫరాల శాఖలో ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఒక రైస్ మిల్లును బినామీ పేరిట కొనుగోలు చేసినట్లు ఏసీబీ ప్రాథమిక దర్యాప్తులో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ మిల్లు యాజమాన్య వివరాలు, అందులోకి వెళ్లిన పెట్టుబడుల మూలాలపై అధికారులు లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇంకా పలు బ్యాంకు లాకర్లు, బినామీ లావాదేవీలపై విచారణ కొనసాగుతోందని ఏసీబీ ఉన్నతాధికారులు తెలిపారు.

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు గానీ, వాట్సాప్ నంబర్ 9440446106కు గానీ సమాచారం అందించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు స్పష్టం చేశారు.

# బతుకమ్మ..ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక!

- తెలంగాణ సంస్కృతికి సజీవ సాక్ష్యం బతుకమ్మ పండుగ
- రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే బతుకమ్మ పండుగ ఆటపాటల సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అన్నారు. బతుకమ్మ పండుగ ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవతగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ తెలంగాణ జీవన విధానానికి, సామాజిక సంస్కృతికి అద్దం పడుతుందని పేర్కొన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య సాగుతుందని కేసీఆర్ తెలిపారు. ఆడపడుచులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఒకచోట చేరి బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో పండుగను జరుపుకోవడం తెలంగాణ ప్రత్యేకత అని అన్నారు.

# జీఓ 59 దరఖాస్తులకు నెల రోజుల్లో పరిష్కారం!




- 500 చదరపు గజాలలోపు పెండింగ్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక ఆదేశాలు
- 22-ఎ సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు.. ఇప్పటికే ఏడు ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, నేటిధాత్రి:

22-ఎ సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలులో మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జీఓ 59 కింద 500 చదరపు గజాలలోపు ఉన్న పెండింగ్ దరఖాస్తులను నెల రోజుల్లో పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వం మెమో నంబర్ 48030 విడుదల చేసిందని చెప్పారు. 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు ఏడు కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి వివరించారు. జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, నిబంధనల ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో ఈ జీఓ అమలులో జరిగిన అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే జారీ చేసిన కన్వేయన్స్ డీడ్లకు సంబంధించిన కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

**22-ఎ సమస్యలపై వేగంగా చర్యలు**

22-ఎ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు పొంగులేటి తెలిపారు. 22-ఎకు సంబంధించి ఉన్న 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు చెప్పారు.

**అనుమతులున్న ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు అవకాశం**

22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు పొందిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తామని మంత్రి వెల్లడించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పట్టణ భూ పరిమితి చట్టానికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. నాలా మార్పిడి ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు కూడా పరిష్కారం చూపుతామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ, అర్హులైన దరఖాస్తుదారులకు నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# బతుకమ్మతో తెలంగాణ సంస్కృతి వైభవం చాటాలి!

## ఆడబిడ్డలందరికీ సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు



హైదరాబాద్, నేటిధాత్రి:

బతుకమ్మ పండుగతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు మహిళలంతా ఆటపాటలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజల సామూహిక జీవన విధానానికి, ఐక్యతకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మహిళల ఐక్యత, తెలంగాణ ఆత్మగౌరవం, తరతరాల సంప్రదాయాలకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, బతుకమ్మ సంబురాలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు.

# మద్యం తాగి లారీ నడిపితే చర్యలు తప్పవు!

## ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరిక




**●మల్లంపల్లి జాతీయ రహదారిపై డ్రైవర్లకు మద్యం పరీక్షలు**
**●రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ముమ్మర తనిఖీలు**

మల్లంపల్లి, నేటిధాత్రి:
ఇటీవల కాలంలో భారీ వాహనాలు, లారీల అతివేగం మరియు డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటూ అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ముఖ్యంగా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్లపై భీభత్సం సృష్టిస్తున్న ఘటనల నివారణకు ములుగు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం మల్లంపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు.
ఈ తనిఖీల్లో ఎస్ఐ చంద్రశేఖర్ స్వయంగా పాల్గొని అటుగా వెళ్తున్న భారీ లారీలు, ఇతర వాహనాలను ఆపివేశారు. బ్రీత్ ఎనలైజర్ల ద్వారా డ్రైవర్లకు 'డ్రంక్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించడంతో పాటు, వాహనాలకు సంబంధించిన పత్రాలు (ఆర్సీ, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్) సక్రమంగా ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్ డ్రైవర్లకు పలు సూచనలు, హెచ్చరికలు చేస్తూ..
"మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. అది తోటి ప్రయాణికులకే కాకుండా మీ కుటుంబాలకు కూడా శోకాన్ని మిగులుస్తుంది. పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించవద్దు" అని స్పష్టం చేశారు. వాహనాలను నియంత్రిత వేగంతో నడుపుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ చంద్రశేఖర్ చూపిన చొరవను, పోలీసుల ముందస్తు భద్రతా చర్యలను స్థానిక ప్రజలు, వాహనదారులు ఎంతగానో అభినందిస్తున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి అరూరి రమేష్ పరామర్శ

**ఏబీ తండా గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు వీరన్నకు ఆత్మీయ పలకరింపు**



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబీ తండా గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు భూక్యా వీరన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వీరన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబానికి అండగా 'మార్కెట్'



**●మృతుడి ఇద్దరు పిల్లల పేరిట రూ.1.10 లక్షల స్థిర నిక్షేపం**
**●సభ్యుల సహకారంతో నిరుపేద కుటుంబానికి భరోసా**

ఎనుమాముల, నేటిధాత్రి:
వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పోలెపాక రాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా మార్కెట్ సభ్యులు నిలిచారు. తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు బిట్ల కృష్ణ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో మృతుడి ఇద్దరు పిల్లల పేరిట స్థానిక తపాలా కార్యాలయంలో రూ. 1,10,000 స్థిర నిక్షేపం చేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముందుకొచ్చిన సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాపని భాస్కర్, మంద రంజిత్, నమిండ్ల సూరయ్య, బండారి రమేష్, మహేష్, గాదె శేఖర్, హరీష్, మద్రి శ్రీను, ఇప్ప ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు డిక్లరేషన్ అమలు చేయాలి!



**●రైతన్నల కన్నీరు తుడవాలి.. రైతు కుటుంబాలు వెలగాలి**
**●బెస్తంచెరువు సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా**
**●కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చాలని కొండేటి శ్రీధర్ డిమాండ్**

వరంగల్, నేటిధాత్రి:
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కోరారు. రైతన్నల కన్నీరు తుడిచి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆదేశాల మేరకు రైతుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, ఎడ్లబండి యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా బెస్తంచెరువు సబ్‌స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ రైతులకు అందించాల్సిన రైతు భరోసా నిధులు సకాలంలో అందడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా దళారుల వ్యవస్థ బలపడి రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. విద్యుత్ కోతలు, సాగునీటి కొరత, యూరియా సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

### ధర్నా చేస్తున్న నాయకుల తరలింపు

ధర్నా కార్యక్రమం అనంతరం పోలీసులు నిరసనను అడ్డుకుని ముఖ్య నాయకులను సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు బసవపురం లక్ష్మి నరసయ్య హాజరయ్యారు. వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా పదాధికారులు, కిసాన్ మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, బీజేవైఎం నాయకులు, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబ ఆస్తులపై సీబీఐ విచారణ జరపాలి!

**●కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావు ఆస్తులపైనా దర్యాప్తు చేయాలి**
**●కాంగ్రెస్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్**



హైదరాబాద్, నేటిధాత్రి:
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావులకు సంబంధించిన ఆస్తులపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వారి ఆస్తులు ఏ విధంగా పెరిగాయి? వాటి మూలాలు ఏమిటి? ఆర్థిక లావాదేవీలు, మనీలాండరింగ్ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రస్తావించిన ఆస్తుల వివరాలతో పాటు సంబంధిత వ్యక్తుల ఆస్తులపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. సాధారణ జీవితం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన నాయకుల కుటుంబాలకు భారీగా ఆస్తులు ఎలా సమకూరాయన్న అంశంపైనా దర్యాప్తు జరగాలని అన్నారు.
రాజకీయం అంటే ప్రజాసేవ అని చెబుతూ, ఎస్సీ, ఎస్టీ, బహుజన ఉద్యమకారుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చి భారీగా ఆస్తులు సంపాదించారంటూ ఆయన విమర్శించారు. ఆయా ఆస్తుల వెనుక ఉన్న నిధుల మూలాలను సీబీఐ విచారణ ద్వారా నిగ్గు తేల్చాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు.ట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్) సక్రమంగా ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్ డ్రైవర్లకు పలు సూచనలు, హెచ్చరికలు చేస్తూ..
"మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. అది తోటి ప్రయాణికులకే కాకుండా మీ కుటుంబాలకు కూడా శోకాన్ని మిగులుస్తుంది. పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించవద్దు" అని స్పష్టం చేశారు. వాహనాలను నియంత్రిత వేగంతో నడుపుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ చంద్రశేఖర్ చూపిన చొరవను, పోలీసుల ముందస్తు భద్రతా చర్యలను స్థానిక ప్రజలు, వాహనదారులు ఎంతగానో అభినందిస్తున్నారు.

# ఎస్సీ సంక్షేమ పథకాలతో అర్హులందరికీ న్యాయం!

**●రిజర్వేషన్లు, పదోన్నతులు, ఉప ప్రణాళిక నిధులపై సమగ్ర సమీక్ష ●కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



హైదరాబాద్, నేటిధాత్రి:
ఎస్సీ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణం కమిటీ హాల్‌లో శుక్రవారం శాసన మండలి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ చైర్మన్ డాక్టర్ మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలు, ప్రధాన సంక్షేమ పథకాలు, ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల వినియోగంపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు.
రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులు సమర్థవంతంగా అమలయ్యేలా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షించాలని నాగరాజు సూచించారు. ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. ఎస్సీ ఉప ప్రణాళిక కింద కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించేలా పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.
విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల్లో ఎస్సీ వర్గాల అభ్యున్నతికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన, అణగారిన వర్గాల అభివృద్ధికి శాసనసభ కమిటీల సమీక్షలు కీలకమని సమావేశంలో చర్చించారు.
ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు, మందుల సామ్యూల్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, విజయుడు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, గోరటి వెంకన్న, ఎస్సీ శాఖ కార్యదర్శి ఇంద్రవిజేంద్ర బోయి, ఎస్సీ గురుకులాల కార్యదర్శి గుగులోత్ రవి, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సుధాకర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి!

**●ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజినీ కాంత్ డిమాండ్**
**●పేదలకు వైద్య సేవలు.. వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తున్న నేత**

ఆత్మకూరు, నేటిధాత్రి,
వైద్య, విద్యా, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజినీ కాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాలుగా పేదలు, బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందిస్తూ, విద్యారంగంలో వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.
సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం డాక్టర్ రామకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సాహిత్యం, విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అవకాశం కల్పించాలని, ఆ అర్హతలన్నీ డాక్టర్ రామకృష్ణకు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గవర్నర్ ఈ అంశంపై



వెంటనే స్పందించి ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని బాగాజీ రజినీ కాంత్ కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులారా.. ఏకమవ్వండి!

**●ఆదివారం ములుగులో ఐక్యవేదిక విస్తృత స్థాయి సమావేశం**
**●భవిష్యత్ కార్యాచరణపై చర్చ.. ఉద్యమకారుల హక్కుల సాధనే లక్ష్యం : బట్టు రాజబాబు పిలుపు**



ములుగు, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులంతా పార్టీలకు, కులాలకు అతీతంగా ఏకమై తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ములుగు జిల్లా కన్వీనర్ బట్టు రాజబాబు పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ భవనంలో ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు ఉద్యమం సాగిందని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు బీఆర్ఎస్ పాలన కొనసాగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఉద్యమకారులను గుర్తించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వ ఇళ్లు, రెండెకరాల భూమి, వారి కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సేవల కోసం ఆరోగ్య కార్డులు, పింఛను సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు.

### హామీలు అమలులో జాప్యమెందుకు?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఉద్యమకారుల సంక్షేమానికి ఆశించిన స్థాయిలో చర్యలు చేపట్టలేదని బట్టు రాజబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేశవరావు కమిటీని నియమించడం మినహా ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఫలితాలు కనిపించడం లేదని విమర్శించారు.
ఈ నేపథ్యంలో 2001 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ములుగు జిల్లాలోని అన్ని మండలాల ఉద్యమకారులు ఏకమై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుల హక్కుల సాధన, సంక్షేమ హామీల అమలుపై ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని కోరారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ భవనంలో జరిగే విస్తృత స్థాయి సమావేశానికి ఉద్యమకారులందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని బట్టు రాజబాబు విజ్ఞప్తి చేశారు.

# చైర్మన్ ఏకపక్ష వైఖరి.. బీఆర్ఎస్ కౌన్సిలర్ల వాకౌట్!




**●ప్రశ్నిస్తే దురుసు సమాధానాలా?**
**●బతుకమ్మ, దసరా ఉత్సవాల ఖర్చులపై నిలదీసిన కౌన్సిలర్లు**

వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట మున్సిపాలిటీలో చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు జనరల్ బాడీ సమావేశాన్ని బహిష్కరించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణ, నిధుల ఖర్చుపై ప్రశ్నించిన తమకు సరైన సమాధానాలు ఇవ్వకుండా చైర్మన్ దురుసుగా వ్యవహరించారని కౌన్సిలర్లు ఆరోపించారు.
వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అధ్యక్షతన ఈరోజు కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణతో పాటు ఇతర మున్సిపల్ అంశాలపై చర్చిస్తున్న సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ఉత్సవాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు, నిధుల ఖర్చు వివరాలను ప్రశ్నించారు. అధికారులు సమాధానాలు ఇస్తుండగా చైర్మన్ జోక్యం చేసుకుని తమను ఉద్దేశించి దురుసుగా మాట్లాడారని వారు ఆరోపించారు. దీంతో నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బయటకు వచ్చారు.

### ఎజెండాపై ముందస్తు సమాచారం ఏదీ?

దసరా ఉత్సవాలపై చర్చించేందుకు సమావేశం ఉందని చెప్పారని, అయితే జనరల్ బాడీ సమావేశం ఎజెండాపై తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని బీఆర్ఎస్ కౌన్సిలర్లు తెలిపారు. గతంలో వినాయక చవితి ఉత్సవాలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండానే చైర్మన్ సొంత నిర్ణయాలతో కార్యక్రమాలు చేపట్టారని విమర్శించారు. ఆ ఉత్సవాలకు ఎంత ఖర్చు చేశారో చెప్పాలని ప్రశ్నించినందుకు తమపై దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగారని ఆరోపించారు.

### ప్రజాప్రతినిధులకు సమాధానం చెప్పాల్సిందే!

ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత చైర్మన్‌పై ఉందని బీఆర్ఎస్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. ప్రజా ధనంతో నిర్వహించే ఉత్సవాల ఖర్చుల వివరాలు అడగడం తమ బాధ్యత అని, ప్రశ్నించినందుకు కౌన్సిలర్లను కించపరిచేలా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్మన్ వైఖరికి నిరసనగానే సమావేశాన్ని బహిష్కరించినట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, సిలివేరు కుమారస్వామి యాదవ్, తిరుపతి సురేష్, బానోత్ జ్యోతి నవీన్, తుమ్మల అరుణ శ్రీధర్ పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీకి గ్రూప్-1 అభ్యర్థుల అల్టిమేటం.. జీఆర్ఎల్ ఇవ్వకుంటే ఆమరణ దీక్ష



**హైదరాబాద్ , నేటిధాత్రి:**
టీజీపీఎస్సీ గ్రూప్-1 ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు , బాధితుల ప్రతినిధి బృందం టీజీపీఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. నియామక ప్రక్రియ ముగిసి తుది ఫలితాలు వెల్లడైనప్పటికీ, దానికి సంబంధించిన ప్రాథమిక సమా చారాన్ని , వెరిఫికేషన్ మెట్రిక్స్‌ను గోప్యంగా ఉంచడంపై అభ్యంతరాలను వ్యక్తం చేశారు.
2024 ఆగస్టు 7న కమిషన్ ఇచ్చిన అధికారిక ప్రకటనలో ప్రిలిమ్స్ స్క్రీనింగ్ టెస్ట్ , మెయిన్స్ రాత పరీక్షలకు సంబంధించిన కమ్యూనిటీ, కేటగిరీ, జెండర్ మల్టీ-జోన్ల వారీ అధికారిక కటాఫ్ మార్కులను తక్షణమే విడుదల చేయాలని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకుడు కొడంగల్ రవికుమార్ డిమాండ్ చేశారు. కటాఫ్ మార్కులు ప్రకటించకపోడం వల్ల 1:50 నిష్పత్తి ఎంపిక నిబంధనల ప్రకారం సక్రమంగా జరిగిందా లేదా అనేది అభ్యర్థులు స్వయంగా ధృవీకరించుకునే అవకాశం లేకుండా పోయిందని ఆరోపించారు. దీనితో పాటు ప్రిలిమినరీ పరీక్ష హాల్ టికెట్ నంబర్లను, మెయిన్స్ హాల్ టికెట్ నంబర్లతో నేరుగా అనుసంధానించే ప్రక్రియను నిరాకరించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తంచేశారు. అభ్యర్థుల పేరు, రోల్ నంబర్, రెండు దశల మార్కులు ,వారికి చివరగా కేటాయించిన ఉద్యోగాల వివరాలతో కూడిన ఒక సంయుక్త ఇంటిగ్రేటెడ్ మాస్టర్ మ్యాట్రిక్స్ ను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ప్రచురించాలని స్పష్టం చేశారు.
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక సంస్థ , ఇతర పొరుగు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అనుసరించే అత్యున్నత పారదర్శక ప్రమాణాలను, స్కోర్‌కార్డుల విధానాన్ని టీజీపీఎస్సీలోనూ శాశ్వతంగా అమలు చేయాలని కోరారు. కమిషన్ ఇచ్చిన లిఖితపూర్వక హామీలను నిలబెట్టుకోలేని పక్షంలో వందలాది మంది అభ్యర్థులతో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

# రామకృష్ణాపూర్‌లో గంజాయి కలకలం.

**▸▸పోలీసుల వలలో ఇద్దరు! 120 గ్రాముల గంజాయి స్వాధీనం...**

**▸▸ఆర్కేపి ఎస్సై జాడి శ్రీధర్....**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై జాడి శ్రీధర్ తన సిబ్బందితో కలిసి రోజువారీ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

**▸▸గాంధారి మైసమ్మ ఆలయం వద్ద పోలీసుల తనిఖీలు**

గాంధారి మైసమ్మ ఆలయ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి వారు భయాందోళనతో పారిపోయేందుకు యత్నించగా, అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది వారిని వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. నిందితులను తనిఖీ చేయగా, వారి వద్ద ఉన్న ఒక నల్లటి కవరులో 120 గ్రాముల గంజాయి లభ్యమైంది. నిందితుల నుంచి గంజాయితో పాటు ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఈ గంజాయిని బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు నిందితులు అంగీకరించారని పోలీసులు వెల్లడించారు. ఎస్సై జాడి శ్రీధర్ హెచ్చరిక ఈ సందర్భంగా ఎస్సై జాడి శ్రీధర్ మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను సహించేది లేదు" అని హెచ్చరించారు

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులపై నిర్లక్ష్యం తగదు



**▸▸హైపవర్ వేతనాలు, రూ.15 వేల బోనస్ అమలు చేయాలి బీఎంఎస్...**

**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి బొగ్గు గనుల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని బీఎంఎస్ నాయకులు అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం నస్పూర్--శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్‌రెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు చవ్వా మహేష్ మాట్లాడారు. గత 20 ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో శ్రమిస్తున్నారని, పర్మినెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా తరహాలో హైపవర్ వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెలా 7వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ సిబ్బందికి రక్షణ పరికరాలు, కాంట్రాక్టు కార్మికులందరికీ వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న క్వార్టర్లను అర్హులైన కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని, రూ.15 వేల బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో పొన్నమనేని వేణుగోపాల్‌రావు, మిట్టపల్లి మొగిలి, కలవెన స్వామి, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాంపల్లి గోపాలచారి, మర్రి రాజగోపాల్, ఇందూరి నరేష్, కుంటాల రాజు, బొమ్మకంటి కిషన్, దుంపల శ్రీధర్, కొమ్మ బాపు, కుంట రాజు, కుమ్మరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నడికూడ, నేటిధాత్రి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండలంలోని పులిగిల్ల ఎంపీ యుపిఎస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు ఉమ, పద్మ, కవిత, ప్రదీప్, రాజేష్, రమేష్,కార్తీక్,నిరోషా తదితరులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పబ్బ సరిత,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూల పండుగగా పాఠశాలలో సందడి ఈ సందర్భంగా విద్యార్థులు తల్లులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పండుగలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐకమత్యానికి,ప్రకృతి ప్రేమకు ప్రతీక అని ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి తెలిపారు. పూలను పూజించడం ద్వారా ప్రకృతిని గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవడం ఈ పండుగలోని ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ తెలిపారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చడం, మహిళలందరూ ఒకచోట చేరి ఆటపాటలతో పండుగను జరుపుకోవడం మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పబ్బ సరిత మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పబ్బ సరిత అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థులకు మన పండుగల విశిష్టతను తెలియజేయడం ద్వారా వారిలో సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ చురుకుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల తల్లులు స్వయంగా బతుకమ్మలను పేర్చి, తమ పిల్లలతో కలిసి పాటలు పాడుతూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని, ప్రకృతి పట్ల ప్రేమను, సామాజిక ఐకమత్యాన్ని పెంపొందించాయి. పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పండుగ వాతావరణాన్ని నింపగా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలనే సందేశాన్ని అందరికీ చాటిచెప్పాయి.

# పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

**▸▸బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రాము...**



**పరకాల, నేటిధాత్రి:** రాబోయే వరంగల్.ఖమ్మం.నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ దామెర మండల పార్టీ అధ్యక్షుడు గండు రాము పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విద్యావంతుల భాగస్వామ్యం కీలకమని,తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సరైన ప్రాతినిధ్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం ఈసారి నిర్లక్ష్యం చేయకుండా ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత నిబంధనల ప్రకారం డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు,నిరుద్యోగ యువతతో పాటు ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు కూడా ఆలస్యం చేయకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని గండు రాము విజ్ఞప్తి చేశారు.

# బెల్ట్ షాపులు నడపరాదంటూ రాళ్లపేట గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో గ్రామస్తుల అందరితో కలిసి గ్రామ సర్పంచ్ బాలసాని పరుశరాములు బెల్ట్ షాపు నడపకుండా ఉండాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం గ్రామ పెద్దల సమీక్షంలో. రాళ్లపేట గ్రామపంచాయతీ పరిధిలోని బెల్టు షాపులు పూర్తిగా మూసివేయాలని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేస్తూ అక్రమ బెల్ట్ షాపులకు చెక్ పెట్టేందుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ మరియు గ్రామ పెద్దల సమక్షంలో బెల్ట్ షాపులు నిర్వహించరాదని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని ఇట్టి తీర్మానాన్ని ఉల్లంఘించిన అక్రమంగా మద్యం విక్రయిస్తే 20 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామని. బెల్ట్ షాపులు మూసివేస్తే గ్రామంలో మద్యం లభ్యత తగ్గి తాగుడు సమస్యకు అడ్డుకట్ట పడుతుందని. మహిళల భద్రత. కుటుంబాలకు ఆర్థిక పరిస్థితి. యువత భవిష్యత్తుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ఇట్టి తీర్మాణ సభలో రాళ్లపేట ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలసాని పరుశరాములు గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 22వ వార్డులో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం

**▸▸మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు**



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంగిలి వీరేష్ రావు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా వార్డులోని అర్హులైన పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించి, ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియ చేపట్టారు.
ఈ సందర్భంగా ఇంగిలి వీరేష్ రావు మాట్లాడుతూ వార్డులోని అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు కీలకమని,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్,నాయకులు తూముల విజయ్,శివప్రసాద్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**▸▸మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** యువత చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత వేతనాలతో కూడిన ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో శుక్రవారం టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అన్ని స్టాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 142కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రారంభంలో రూ.10 వేల నుంచి రూ.20 వేల వేతనంతో ఉద్యోగంలో చేరినా, అనుభవం, నైపుణ్యాలను పెంచుకుంటే రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వేతనం పొందే అవకాశాలు ఉంటాయన్నారు. వ్యవసాయం, కూలీ పనులు, చిన్న వ్యాపారాలు చేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి యువత పప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అర్హతలతో పాటు నైపుణ్యాలు ఉన్నప్పుడే మెరుగైన ఉద్యోగాలు, పదోన్నతులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి మరింత మందికి ఉపాధి కల్పించేలా ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు మంత్రి వివరించారు. గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర విద్యార్హతలు కలిగిన యువత ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు సాధించేలా జాబ్‌మేళాలు దోహదపడతాయని పేర్కొన్నారు. జాబ్‌మేళా ప్రారంభమైన రెండు గంటల్లోనే 600 మందికి పైగా యువత ప్రాథమికంగా ఎంపికైనట్లు మంత్రి వెల్లడించారు. కొన్ని కంపెనీలు ఒక్కొక్కటి 100 నుంచి 400 మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపినట్లు తెలిపారు. యువత ఉద్యోగాల కోసం ప్రాంతీయ పరిమితులు విధించుకోకుండా, ఎక్కడ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవాలని సూచించారు. నిరంతరం నైపుణ్యాలను పెంచుకుంటూ కష్టపడి పనిచేస్తే మెరుగైన భవిష్యత్తు సొంతమవుతుందని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, పట్టణంలో రోడ్ల విస్తరణ, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి ద్వారా స్థానికంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి నిరుద్యోగ యువతకు మెగా జాబ్‌మేళా గొప్ప అవకాశమన్నారు. సుమారు 10 వేల నుంచి 12 వేల వరకు ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టాస్క్ ద్వారా జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. సింగరేణి సంస్థ సహకారంతో శిక్షణ కేంద్రానికి విశాలమైన హాలు, ఏసీ వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గాంధీనగర్ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. గత సంవత్సరం నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 2700 మందికి ఉద్యోగ అవకాశాలు. కల్పించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాకు 142కు పైగా కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. స్థానికంగానే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున యువత తమ అర్హతలకు తగిన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందజేశారు భూపాల్ పల్లి జిల్లా కేంద్రాలు జాబ్ మేళా నిర్వాహనలు విశేష కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంకీర్త్, టాస్క్ సీఈఓ ప్రదీప్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# రూ.50 వేల కోసం హత్య మొగుళ్లపల్లి కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**▸▸తీర్పు వెలువరించిన భూపాలపల్లి న్యాయమూర్తి J. జీవన్ కుమార్ - పక్కా సాక్ష్యాలతో శిక్ష పడేలా చేసిన పోలీసులు - అభినందించిన ఎస్పీ సంకీర్త్....**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం లోసంచలనం సృష్టించిన మొగుళ్లపల్లి హత్య కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. రూ.50 వేల నగదు కోసం వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడు పెరుగు రమేష్ పై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదుతో పాటు రూ.4,000 జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి J. జీవన్ కుమార్ గురువారం సంచలన తీర్పు ఇచ్చారు. అసలేం జరిగిందంటే...2020 సెప్టెంబర్ 4న మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన అక్కపెల్లి మల్లయ్య (38) అకినేపల్లిలోని కాకతీయ గ్రామీణ బ్యాంకులో రూ.50,000 డ్రా చేశారు. అదే గ్రామానికి చెందిన పెద్దకోమటిపల్లి వాసి పెరుగు రమేష్ (26) ఆ నగదుపై కన్నేశాడు. మల్లయ్యను తన బైక్ పై ఎక్కించుకుని పర్లపల్లి వైపు తీసుకెళ్లాడు. దారిలో మద్యం కొని మల్లయ్య పొలం బావి వద్ద ఇద్దరూ తాగారు. మత్తులో ఉన్న మల్లయ్య తలపై బండరాయితో కొట్టి హత్య చేసి, రూ.50 వేలు లాక్కొని మృతదేహాన్ని బావిలో పడేసి పరారయ్యాడు. మల్లయ్య ఇంటికి రాకపోవడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో అప్పటి ఎస్ఐ నిహారిక కేసు నమోదు చేశారు. చిట్యాల సీఐ M. సాయి రమణ దర్యాప్తు చేసి రమేష్ ను అరెస్ట్ చేసి ఛార్జ్ షీట్ వేశారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా, కోర్టు మానిటరింగ్ ఆఫీసర్ B. రాజు, లైజనింగ్ ఆఫీసర్ G. వెంకన్న, కానిస్టేబుళ్లు జ్యోతి, శ్వేత సాక్షులను హాజరుపరిచారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డీఎస్పీ A. సంపత్ రావు, సీఐ సతీష్, ఎస్ఐ సురేష్, ఇన్‌స్పెక్టర్ B. రాజు, G. వెంకన్న, జ్యోతి, శ్వేతలను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ IPS అభినందించారు. నేరాలకు పాల్పడితే ఎవరూ తప్పించుకోలేరని, చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ హెచ్చరించారు.

# గుండెపోటుతో యువకుడు మృతి.. టంగుటూరులో విషాదం



**శంకర్‌పల్లి, నేటిధాత్రి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. టంగుటూరు గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా ఎంఆర్‌పీఎస్ కార్యదర్శి బ్యాతల శివశంకర్ గురువారం రాత్రి గుండెపోటుకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం శంకర్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శివశంకర్ అకాల మరణంతో టంగుటూరు గ్రామంలో విషాదం నెలకొంది.

# అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కోదాడ, నేటిధాత్రి:** స్థానిక పట్టణ నయా నగర్ లోని అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్లో ముందస్తుగా శుక్రవారం బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ బి ఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి ఎల్ నరసింహారావు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పిల్లల్లో ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు మన సంస్కృతిని నేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, మరియు కవిత, రమ్య, మౌనిక, శిరీష, ఫాతిమా, లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తుగా బతుకమ్మ సంబరాలు..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా తంగళ్ళపల్లి సెక్టర్ తాడూరు. 2.లో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడంతోపాటు గర్భిణీలు బాలింతలు మహిళలు పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. జూ. రాణి ఆశ వర్కర్లు లావణ్య. శ్రావణి. భవ్య. పల్లవి. వసుమతి. ప్రమీల. ALMSC. కమిటీ సభ్యులు గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నందారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బాలానగర్, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని నందారం గ్రామంలో శుక్రవారం ఎనిమిదో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ హరి సింగ్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో వార్డు ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగనున్నాయని



పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



**మంగపేట, నేటిధాత్రి:** మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ను శుక్రవారం పోలీసులు నిర్వహించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా శుక్రవారం మంగపేట పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి డ్రైవర్ లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా యస్ ఐ టి ఆర్ సూరి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అన్నారు . లేని యెడల వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## యువతకు చేగువేరా జీవితం స్ఫూర్తిదాయకం-ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్



**కరీంనగర్, నేటిధాత్రి:** ప్రజల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన విప్లవ యోధుడు చేగువేరా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నునావత్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ చేగువేరా జీవితం, పోరాటం ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది యువతకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు అందేలా యువత ముందుండి పోరాడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, సామాజిక న్యాయం సాధించడమే, యువజన విద్యార్థి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయడమే చేగువేరాకు అందించే నిజమైన నివాళి అని యుగేందర్, శ్రీనివాస్ నాయక్ లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంచల మురళి, కసిరెడ్డి సందీప్ రెడ్డి, జువ్వాజి తిరుపతి నాయకులు అజయ్, శ్రావణ్, అఖి, సన్నీ,సాయి గణేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం రాళ్ల పేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు అందేలా చూస్తామని లబ్ధిదారులకు కొత్త కార్డులు అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రేషన్ కార్డుల వల్ల లబ్ధిదారులకు రేషన్తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు అందేలా చూస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని అందులో భాగంగా. ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి పంపిణీ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు. గ్రామ సర్పంచి బాలసాని పరశురాములు ఉప సర్పంచ్ ఇమామ్. వార్డు సభ్యులుకాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ బాబు అలీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం రాజశేఖర్. గణాధి కిషన్. ఇక్బాల్. సురేష్. దేవరాజు. శ్రీనివాస్ గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు




**పరకాల, నేటిధాత్రి:** పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,అధ్యాపకులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలంగాణ సంప్రదాయాలను,పండుగల విశిష్టతను గుర్తుంచుకోవాలని సూచించారు. మన సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ వాటి గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.డి.సర్దార్,ఏజీఎంసీ మైపాల్ రెడ్డి,స్టాఫ్ సెక్రటరీ కృష్ణమోహన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ విద్యా భారతి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో విజ్ డమ్ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణలో అతిపెద్ద పండగ ప్రకృతిలో లభించే పూలను పూజించే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ సందర్భంగా విజ్ డమ్ విద్యా భారతి పాఠశాల విద్యార్థులు తంగేడు,గునుగు, పువ్వులు, బంతిపూలతో అందంగా బతుకమ్మను పేర్చి, బతుకమ్మను పూజిస్తూ, కోలాటాలతో బతుకమ్మ పాటలతో ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు!



**కోదాడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని గుడిబండ గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బోర్ వెల్ రీఛార్జ్ (ఇంకుడు గుంత) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లాలినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు పెంచేందుకు గానూ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని బోరుబావికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, వార్డు మెంబర్ ఓరుగంటి రమాదేవి, గ్రామ ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కొడిమ్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ జూనియర్ కళాశాల జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ పి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత ఉంటుందని, తొమ్మిది రోజులు బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎక్కువ సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో, ఆటలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## కామారెడ్డిపల్లిలో భూముల రీ-సర్వే పరిశీలన



▶▶ రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలి...

▶▶ అదనపు కలెక్టర్ ఎన్.రవి...

**పరకాల, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్.వెంకన్న శుక్రవారం కామారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను తనిఖీ చేసి,గ్రామ సరిహద్దులు,భూములకు సంబంధించిన వివరాలు,ఇప్పటివరకు పూర్తయిన సర్వే పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు ముందుగానే తెలియజేస్తూ,సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పారదర్శకంగా రీ-సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులందరూ రెవెన్యూ అధికారులు,సర్వే సిబ్బందికి సహకరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల తహసీల్దార్ టి.విజయలక్ష్మి,మండల సర్వేయర్ విజయ్ కుమార్,అదనపు గిర్దావర్ ఖయ్యూం,గ్రామ పాలన అధికారి లావణ్య,సర్వే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన నిరసనపై పోలీసుల చర్యలను ఖండిస్తూ, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని పేర్కొన్నారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



▶▶ ఒక లక్ష పదివేల రూపాయల ఆర్థిక సహాయం...

**ఎనుమాముల, నేటిధాత్రి:** లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లోని చిరు వ్యాపారం చేసుకునే పోలెపాక రాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అతడి నిరుపేద కుటుంబానికి అండగా కూరగాయల మార్కెట్ లోని తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు బిట్ల కృష్ణ ఆధ్వర్యంలో మృతి చెందిన పోలెపాక రాజు ఇద్దరు బిడ్డల పేరిట స్థానిక పోస్ట్ ఆఫీస్ నందు ఒక లక్ష పదివేల రూపాయలను సభ్యుల సహకారంతో ఫిక్సిడ్ డిపాజిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాపని భాస్కర్, మంద రంజిత్, నమిండ్ల సూరయ్య, బండారి రమేష్, మహేష్, గాదె శేఖర్, హరీష్, మర్రి శ్రీను, ఇప్ప ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను తాత్కాలికంగా నిలిపివేయాలని వినతిపత్రం



**మంగపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగల లో ఒకటైన దసరా నవరాత్రులు సందర్భంగా పాఠశాల కళాశాల సెలవు ఉండటం ప్రజలు కుటుంబాలతో కలిసి స్వగ్రామాలకు మరియు వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు చేసే అవకాశం ఉన్నందున ఈ సమయంలో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఈ నెల 10 వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఇసుక లారీల రాకపోకలను ,ఇసుక లోడింగ్ను మరియు రవాణాను తాత్కాలికంగా నిలిపివేయాలని మంగపేట మండల ప్రజలు మరియు జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగపేట మండల యస్ ఐ, మరియు మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, జ్వాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యంపేట్ గ్రామంలోప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తపాలా సేవలపై అవగాహన



**మల్లాపూర్, నేటిధాత్రి:** ముత్యంపేట: ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజున ముత్యంపేట సబ్ పోస్టాఫీసు సబ్ పోస్టుమాస్టర్ యెన్నం శ్రీనివాస్ మరియు సిబ్బంది ముత్యంపేట పాఠశాలను సందర్శించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, స్థానిక ప్రజలకు తపాలా శాఖ అందిస్తున్న వివిధ ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ పోస్టుమాస్టర్ యెన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ, తపాలా శాఖ ప్రజలకు అందిస్తున్న స్పీడ్ పోస్ట్, రిజిస్టర్డ్ పోస్ట్, పొదుపు పథకాలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పి ఎల్ ఐ గ్రామీణ తపాలా జీవిత బీమా ఆర్ పి ఎల్ ఐ తదితర సేవల ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో తపాలా సేవలు సైతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత చేరువయ్యాయని తెలిపారు. డిజిటల్ సేవల ద్వారా తపాలా లావాదేవీలను సులభంగా నిర్వహించుకోవచ్చని, ఆధునిక సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే తపాలా శాఖ సేవల గురించి తెలుసుకోవడం ద్వారా వాటిపై అవగాహన పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలకు తపాలా సేవలపై అవగాహన కల్పించడంతో పాటు, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ తపాలా సేవలను వినియోగించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

## కోదాడ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డికి ఘన సత్కారం



**కోదాడ, నేటిధాత్రి:** రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డిని పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుక్రవారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెస్ విద్యా సంస్థల సీఈవో సేకు శ్రీనివాసరావు, పందిరి ఫౌండేషన్ సభ్యులు గోపి రాథోడ్ లు సీఐ ని కలిసి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు నూతన బాధ్యతల పట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ మరియు తదితరులు పెద్దలు నాయకులు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్యాన్సర్‌ను ముందుగా నే గుర్తిస్తే ప్రాణాలకు రక్ష!

▶▶ ఆంకాలజిస్ట్ డాక్టర్ మచ్చ కిరణ్ కుమార్...




**మంచిర్యాల, నేటిధాత్రి:** క్యాన్సర్.. పేరు వింటేనే భయపడే పరిస్థితి. అయితే వ్యాధిని తొలి దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మచ్చ కిరణ్ కుమార్ తెలిపారు.
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నోటిలో పుండ్లు తగ్గకపోవడం,దీర్ఘకాలంగా దగ్గు కొనసాగడం,శరీరంపై గడ్డలు ఏర్పడటం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేశారు. శుక్రవారం మంచిర్యాలలోని ఓ ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి,పొగాకు వినియోగం, అవగాహన లోపం క్యాన్సర్ ముప్పును పెంచుతున్నాయని పేర్కొన్నారు. నోటిలో పుండ్లు ఎక్కువ రోజులు తగ్గకపోవడం, గొంతు బొంగురుపోవడం, మింగడంలో ఇబ్బంది,కారణం లేకుండా బరువు తగ్గడం, శరీరంపై కొత్తగా గడ్డలు కనిపించడం వంటి మార్పులు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన క్యాన్సర్ అని నిర్ధారించలేమని,వైద్యుల పరీక్షలతోనే కారణాన్ని తెలుసుకోవాలని తెలిపారు. 40--45 ఏళ్లు దాటిన వారు తమ ఆరోగ్య పరిస్థితి, కుటుంబ చరిత్ర,ఇతర ప్రమాద కారకాలను బట్టి వైద్యుల సలహాతో తగిన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలు రొమ్ములో గడ్డలు,ఆకృతిలో మార్పులు, చనుమొన నుంచి అసాధారణ స్రావాలు వంటి మార్పులను గమనించాలని సూచించారు. వైద్యుల సలహా మేరకు మామోగ్రఫీ,పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. యశోద ఆసుపత్రిలో క్యాన్సర్ చికిత్స కోసం ఆధునిక రేడియేషన్ సాంకేతికత, రోబోటిక్ శస్త్రచికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ కిరణ్ కుమార్ వివరించారు. వ్యాధిపై భయంతో పరీక్షలను వాయిదా వేయకుండా,అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి మేనేజర్ అంకం మల్లేష్ పాల్గొన్నారు.

## గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

▶▶ విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడిన మాజీ కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వి. గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలిసి సింధు ఆదర్శ్ రెడ్డి గారు బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా నృత్యం చేస్తూ వేడుకల్లో సందడి చేశారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, విద్యార్థినులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలుజరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ , కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్లీడర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విసికే రాష్ట్ర అధ్యక్షులు.



**చిట్యాల, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కోర్టు చాంబర్లో ప్రభుత్వ న్యాయవాది గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్ ని శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చం అందించిన విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్.

# పడిదల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు

- పడిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు...
- వేంకటేశ్వర్ల స్వామి పంచలోహ విగ్రహాన్ని ఆలయానికి అందజేత...
- వైభవంగా అయ్యప్పస్వామి పల్లకిసేవా,అన్నప్రసాద వితరణ...
- కన్నుల పండుగగా మహా దివ్య పడిపూజ మహోత్సవం...

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో సాఫ్ట్ వేర్ కంపెనీల ఇన్స్పెక్టర్ దేవరుద్ర, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నర్సంపేట మున్సిపాలిటీ పరిధి ముత్తోజిపేట గ్రామానికి చెందిన పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు,సంబరా ఆరాట్టు,పల్లకిసేవా నిర్వహించారు.అయ్యప్పస్వామి దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 21 వ ఉత్తర ఫల్గుణ నక్షత్ర పడిపూజ మహోత్సవం నిర్వహించగా ఈ మహా దివ్య పడిపూజ మహోత్సవం,అన్నప్రసాద వితరణ దాతగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు,మహా కళాభిషేకం,పుష్పాభిషేకం అంగరంగ వైభవంగా చేపట్టారు.ఆలయ ప్రధాన అర్చకులు దేవేష్ మిశ్రా







మంత్రోచ్ఛారణలతో జరిగిన మహోత్సవం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ నేపథ్యంలో అయ్యప్పస్వామి,వివిధ దేవతామూర్తుల భజనలు, శరణుఘోషతో ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమోగింది.దేవాలయం పదునెట్టాంబడిపై చేపట్టిన పడిపూజ దివ్యకాంతులతో మణికంఠస్వామి దర్శనమివ్వగా భక్తులు మంత్రముగ్ధులయ్యారు.కళ్యాణరాముడు,రంగనాథ్ బృందం భజనలు ఎంతగానో అలరించాయి.అనంతరం నవీన్ కుమార్ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ కమిటీతో కలిసి ప్రారంభించారు.



**మాడవీధుల్లో అయ్యప్పస్వామి ఊరేగింపు..** పడిపూజ అష్టాభిషేకాల నేపథ్యంలో అయ్యప్పస్వామిని పల్లకిలో దేవాలయ మాడవీధుల్లో మంగళ వాయిద్యాలు,నృత్యాలతో ఊరేగించగా పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. అయ్యప్ప దేవాలయానికి వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని ట్రస్ట్ కమిటీకి పడిపూజలో అందజేశారు.

**శాశ్వత స్థలదాతగా 11 లక్షల విరాళాన్ని ప్రకటన....** శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా శాశ్వత తలదాతగా పడిదల మహాలక్ష్మి నవీన్ కుమార్ దంపతులు రూపాయలు 11 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు దేవాలయ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విరాళాన్ని ఎమ్మెల్యే దొంతి చేతుల మీదుగా అందజేయనున్నట్లు నవీన్ కుమార్ ప్రకటించారు. అయ్యప్ప దీక్ష, భగవంతుని నమ్మకంపై ప్రజల్లో స్వచ్ఛంగా నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సైఫా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్,స్థల దాతలు చెంచారావు,సాంబయ్య గౌడ్, రాజు, శ్రీరామ్, ఈశ్వరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ,వీణ విజేందర్ రెడ్డి,వేముల నవీన్,దూపటి కుమారస్వామి, చిదిరాల రామ్ రెడ్డి,కేశపాక సాంబయ్య,కట్లస్వామి,కత్తి కిరణ్ గౌడ్, గజ్జి రాజు,బనోత్ మైబు, పూలుగుల మాధవ రెడ్డి., గురుస్వాములు సంజీవరావు, నాగరాజు అనిల్ కుమార్,మల్లారెడ్డితో పాటు సుమారు 700 మంది భక్తులు పాల్గొన్నారు.

# అటవీ భూమిలో గ్రానైట్ సంస్థకు ఇంటి నెంబరా...

- కంపార్ట్మెంట్ 1136 పరిధిలో కేటాయింపుపై విచారణకు వినతి...
- ఆధారాలతో ఎంపీడీఓకు గంధం భరత్ ఫిర్యాదు.. రికార్డుల పరిశీలనకు డిమాండ్...

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం: ప్రభుత్వ భూముల పరిరక్షణ, గ్రామ పంచాయతీ రికార్డుల పారదర్శకతపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 18, కంపార్ట్మెంట్ నంబర్ 1136 పరిధికి సంబంధించి మెడ్ వెస్ట్ గ్రానైట్ సంస్థకు 4-14/2 ఇంటి నంబరు కేటాయించిన అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ గ్రామానికి చెందిన గంధం భరత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఆధారాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.



**భూమి స్వరూపం ఏమిటి?** సదరు స్థలం రెవెన్యూ భూమా? అటవీ భూమా? ప్రభుత్వ భూముల పరిధిలోకి వస్తుందా? అనే అంశాలను సంబంధిత శాఖల రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని ఫిర్యాదుదారు కోరారు. భూమి స్వరూపం, యాజమాన్య హక్కులు, సర్వే వివరాలను పరిశీలించకుండా ఇంటి నంబరు కేటాయించి ఉంటే అందుకు సంబంధించిన విధివిధానాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

**కేటాయింపునకు ఆధారాలేవీ...** మెడ్ వెస్ట్ గ్రానైట్ సంస్థకు 4-14/2 ఇంటి నంబరు ఏ తేదీన, ఏ అధికారి ఉత్తర్వుల మేరకు కేటాయించారో విచారణలో తేల్చాలని గంధం భరత్ కోరారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు, భూమి హక్కుల పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇంటి పన్ను వివరాలు, అసెస్మెంట్ రిజిస్టర్, పంచాయతీ తీర్మానాలు, సంబంధిత అనుమతులను పరిశీలించాలని పేర్కొన్నారు.అలాగే గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదైన వివరాలను రెవెన్యూ, సర్వే, అటవీశాఖల రికార్డులతో పోల్చి చూడాలని కోరారు. కంపార్ట్మెంట్ నంబర్ 1136 పరిధిలోని భూమి హద్దులు, వర్గీకరణ, సంబంధిత శాఖల అభ్యంతరాలు లేదా నిరభ్యంతర పత్రాలు (ఎన్ఓసీలు) ఉన్నాయా లేదా అనే అంశాలపై స్పష్టత తీసుకురావాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

**రికార్డులు భద్రపరచాలని విజ్ఞప్తి....** ఇంటి నంబరు కేటాయింపులో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత ఫైళ్లు, దరఖాస్తులు, పన్నుల రిజిస్టర్లు, డిజిటల్ రికార్డులను భద్రపరచేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.విచారణలో సేకరించిన ఆధారాలు, అధికారుల నివేదిక, తుది నిర్ణయాన్ని తనకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎంపీడీఓను కోరినట్లు గంధం భరత్ తెలిపారు.

**అధికారుల విచారణలో ఏం తేలనుంది...** అర్పణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సదరు ఇంటి నంబరు కేటాయింపు వెనుక ఉన్న రికార్డులు, భూమి వర్గీకరణ, అనుమతుల వివరాలపై సంబంధిత అధికారులు పరిశీలన జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత గ్రామ పంచాయతీ, మెడ్ వెస్ట్ గ్రానైట్ సంస్థ, అధికారుల వివరణలు అందుబాటులోకి రావాల్సి ఉంది.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

- తక్షణమే మున్సిపాలిటీ కమిషనర్ గెజిట్ ప్రకారం మార్కింగ్ చేయాలి ఎస్ పీ కే సాగర్ డిమాండ్...
- బ్యాడ్జీలతో గంతలు కట్టుకొని ఎస్.పి.కే. సాగర్ నిరసన...
- రోడ్డు వెడల్పు, భవనాల మార్కింగ్‌పై స్పష్టత ఏది?
- పేదలు, చిన్న వ్యాపారులకు న్యాయం జరగాలి...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ రోడ్డు వెడల్పు 200 ఫీట్ల మార్పులు అలాగే అంబేద్కర్ సెంటర్ నుండి కాలనీ నుండి కృష్ణ కాలనీ వరకు గల కటింగ్ షాపుల యజమానులకు ఒక గంట సమయం ఇవ్వని మున్సిపాలిటీ కమిషనర్ అంబేద్కర్ సెంటర్లోని ఓ బహుళ అంతస్తు యజమానికి రెండు రోజుల గడువు మార్కింగ్ చేసి హోల్ పెట్టి మరి సమయం ఎందుకు ఇచ్చాడు అనే తీరుపై ఈరోజు అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ కి నల్ల బ్యాడ్జీలు కళ్లకు గంతలు కట్టుకొని మెమోరాండం ఇచ్చారు జిల్లా కలెక్టర్ ఇకనైనా స్పందించి 200 ఫీట్ల గత ప్రభుత్వ జీవో అలాగే మున్సిపాలిటీ తీర్మానం గెజిట్ ప్రకారం మార్కింగ్ చేయించాలని 200 ఫీట్లలో ఒక గజం కూడా తగ్గకుండా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ ఎస్.పి.కే. సాగర్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ అంబేద్కర్ కూడలిలో ఇప్పటికే చాలా మంది వాహన ప్రమాదాల వల్ల రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల కనీసం బస్సు తిరిగిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డు వెడల్పు విస్తీర్ణంలో భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పక్షపాతం చూపిస్తున్నారని భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణ కాలనీ రోడ్డుకు ఉన్న కటింగ్ షాపులను ఒక గంట సమయం ఇవ్వకుండా నిర్దాక్షణంగా కూల్చివేసిన మున్సిపాలిటీ కమిషనర్ మరి ఈ అంబేద్కర్ సెంటర్లో ఉండబడిన ఒక బహుళ అంతస్తుకు నోటీసులు ఇచ్చి మార్కింగ్ చేసి హోల్ చేసికూడా ఎందుకు కూల్చలేక పోయారని వారు ప్రశ్నించారు కూల్చ పోవడానికి గల కారణాలు అలాగే హలో మతలాబు ఏమిటి నోటీసులు ఇచ్చి ప్రజాప్రతినిధులను అలాగే స్థానిక శాసనసభ్యులతో రాయబారాలు మాట్లడాలన మీ ఉద్దేశం అని వారు మున్సిపాలిటీ కమిషనర్ను ప్రశ్నించారు అలాగే ఒక భవన బహుళ అంతస్తు యజమాని నేను ఎన్ఎస్ఆర్ హోటల్లో స్థానిక శాసనసభ్యులను నా భవన కూల్చివేతలో భాగంగానే కలిశానని వేరే ఏ ఉద్దేశం లేదని ఎటువంటి ముడుపులు వారికి అందజేయలేదని ప్రెస్ మీడియా ద్వారా వెల్లడించారనీ తెలిసిందని వారన్నారు మరి వారిని ఈ పత్రిక సోమ వేషం ద్వారా ఎస్పీకే సాగర్ ప్రశ్నించారు ప్రజా భవన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుపోవాలి గాని పాలకుల దృష్టికి తీసుకుపోవడం ఏంటి అని వారు నేషనల్ హైవేలపై లక్షల మంది పట్టా భూములు సొంత ఇంటి నిర్మాణాల తో సహా ఇల్లు కోల్పోయిన కూడా నేటి వరకు ఎవరు శాసనసభ్యులను గాని మంత్రులను గాని కలిసినట్లు చరిత్రలో లేదని వారు వారికి తెలియజేశారు మీరు సంపూర్ణంగా భూపాలపల్లి నియోజకవర్గానికి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నట్లయితే స్థానిక ఎమ్మెల్యే ని కలవాల్సిన అవసరం ఏముంది అని అలాగే ఆ కలవాల్సింది ఆ హోటల్లోనే కలవాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయని ఆ భవన యజమానిని ప్రశ్నించారు అలాగే స్థానిక శాసనసభ్యులు నిబద్ధతగా చిత్తశుద్ధితో వారికి ఎటువంటి ముడుపులు ముట్టనిది వాస్తవమైతే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వారు నమ్మబడిన వారికి ఇష్టమైనటువంటి హనుమాన్ గుడిలో తడి బట్టలతో రావాలని వారు స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారికి సవాల్ విసిరారువారు నా సవాల్ నీ.స్వీకరించకపోతే ముడుపులు ముట్టింది వాస్తవమే అని ప్రజలు భావిస్తారని కాబట్టి నిబద్ధతగా స్పందించాల్సిన అవసరం స్థానిక శాసనసభ్యుల పైన ఉందని వారు తెలియజేశారు అలాగే మున్సిపాలిటీ కార్యాలయం పూర్తిగా రాజకీయాలకు లోబడి నడుస్తుందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉందని వారి జిల్లా కలెక్టర్ డిమాండ్ చేశారు అసలు ఈ రోడ్డు విషయంలో ఏం జరుగుతాఉంది గెజిట్ లేకుండా రోడ్డు పనులు ఎలా చేస్తారు రోడ్డు వెడల్పు సహకరించిన చిరు వ్యాపారుల పరిస్థితి ఏంటి వాళ్లకి జీవనోదారం ఎవరు కల్పిస్తారు వారిని ఎవరు గుర్తిస్తారు జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వాలని అది రాతపూర్వకంగా ఇవ్వాలని అలాగే రోడ్డు వైండింగ్ విషయంలో ఏ కాంట్రాక్టర్ ఎంపిక చేసారో ఇప్పటికీ ప్రజలకు మున్సిపాలిటీ కమిషనర్ తెలియజేయలేదు అన్నారు మరి ఈ జెసిబి లు ట్రాక్టర్లకు సంబంధించిన డీజిల్ పెట్రోల్ వినియోగంలో ఔకతోకలు జరుగుతున్నట్లు దీనిపైన కూడా సమగ్ర విచారణ చేపట్టాలని తక్షణమే గెజిట్ ప్రకారం హద్దులను ఏర్పాటు చేసి రోడ్డు వైన్డింగ్ చేయాలని మేము నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి పూర్తి సహకారం మా వంతుగా ఉంటుందని కానీ 200 ఫీట్లకు ఒక గజం తగ్గినా కూడా ఊరుకునే ప్రసక్తే లేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆవాల హతీష్, గంధం రాకేష్,రామినోజ్ రాజేందర్, ధారంగుల జస్వంత్, నూనె నరేష్, రియాజ్, ఎస్ కుమార్, పత్రికా మీడియా సోదరులు ఇతరులు పాల్గొన్నారు

# కె ఆర్ ఆర్ కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**కోదాడ, నేటిధాత్రి:** స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ హాదాస రాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలకు కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, మరియు మున్సిపల్ కమిషనర్ రమాదేవి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ నృత్యాలతో అలంకరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కళాశాలలో ఘనంగా నిర్వహించడం పట్ల అతిధులు హాస్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు,ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్, కౌన్సిలర్ గోపి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అప్పారావు,మరియు ధన మూర్తి, క్షేత్రయ్య, కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, సైదులు, ప్రిన్సెస్ , వెంకటేశ్వర రెడ్డి, నాగిరెడ్డి, రఫీ, శ్రీలత, నిర్మల, కుమారి, యాదమ్మ, శ్రీలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలాజీ విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వనజ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి....**

**నర్సంపేట, నేటిధాత్రి:** స్థానిక బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ డాక్టర్ వనజ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, ఆటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వనజ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, విశిష్టతలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు రవీందర్, రాజ్ కుమార్, బోల రవీందర్, యాగేష్, రమేష్, ప్రవీణ్, వెంకట్, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనివాస్ మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బాలాజీ పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ, దసరా వేడుకలు....**




నర్సంపేట స్థానిక బాలాజీ విద్యాసంస్థల పరిధిలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ, విజయదశమి (దసరా) వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సంబరాలకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఏ. వనజ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ట్రెజరర్ డాక్టర్ వనజ రెడ్డి మాట్లాడుతూ.. రకరకాల ప్రకృతి పూలతో బతుకమ్మను పేర్చి పూజించే విధానాన్ని, పండుగ విశిష్టతను విద్యార్థులకు వి వివరించారు. అనంతరం చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దసరా పండుగను జరుపుకుంటామని, రావణ వధ వెనుక ఉన్న రామాయణ చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి గౌడ్,భవాని,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించాలి!

- నిరాహార దీక్షకు మద్దతుగా నేడు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో...



**గుండాల, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా అక్టోబర్ 10 న అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ కీలక సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిరవధిక నిరాహార దీక్ష చేపట్టినప్పటికీ సమస్య పరిష్కారంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.శనివారం నిర్వహించనున్న అఖిలపక్ష రాస్తారోకోతోనైనా ప్రభుత్వం స్పందించాలి. గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను కేటాయించే విషయంలో ఇకనైనా నిర్లక్ష్యం వీడి, తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల వైద్య హక్కుల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రెగ్యులర్ డాక్టర్ నియామకంపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.అఖిలపక్ష సమావేశంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు నర్సింగరావు,వజ్జ ఎర్రయ్య,సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి సర్పంచ్ కోరం సీతారాములు, నరేష్ లాలయ్య, లాలూ,కృష్ణ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షాహిద్.సిపిఎం మండల కార్యదర్శి తోలెం గోపి,రామ్మూర్తి బీఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు



**ప్రకృతిని ఆరాధించే విశిష్ట పండుగ: డాక్టర్ వేములపల్లి సుబ్బారావు...**

**నర్సంపేట, నేటిధాత్రి:** స్థానిక గీతాంజలి డీజీ ప్రైమరీ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి పూజించడం మన ప్రాంత ప్రత్యేకత అని తెలిపారు. పండుగ వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు.పాఠశాల ప్రిన్సిపల్ గందె మోహన్ రావు మాట్లాడుతూ.. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే సంప్రదాయం తెలంగాణ సంస్కృతికే మకుటాయమానమని కొనియాడారు. తంగేడు, గునుగు పూల విశిష్టతతో పాటు వాటిలోని ఔషధ గుణాలు, వృక్ష సంపద పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు.వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది, సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పితృ అమావాస్య.. పూర్వీకులకు తర్పణాలు!

**పితృదేవతల స్మరణలో భక్తిశ్రద్ధలతో పితృకర్మలు...**

**నెక్కొండ, నేటిధాత్రి:** పూర్వీకులను స్మరించుకుంటూ పితృ అమావాస్య రోజున భక్తిశ్రద్ధలతో పితృ తర్పణాలు, పితృకర్మలు నిర్వహించడం హిందూ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. తరతరాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు సమర్పించి, వారి ఆత్మశాంతిని కోరుకుంటారు. పితృ అమావాస్య నాడు నిష్ఠతో పూజలు నిర్వహిస్తే పితృదోషాలు తొలగి, కుటుంబంలో సుఖసంతోషాలు కలుగుతాయని ప్రజల్లో విశ్వాసం ఉంది. పూర్వీకుల పట్ల కృతజ్ఞతను చాటుతూ వారి జ్ఞాపకాలను స్మరించుకునే ఈ ఆచారం కుటుంబ బంధాలకు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తోంది.




# ప్రిన్సిపల్ బుచ్చన్న ఆధ్వర్యంలో

**ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాల ప్రాంగణం పూల అందాలతో పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

FOLLOW US neti_dhatri
WATCH US Netidhatri TV
FOLLOW US netidhatri
FOLLOW US Netidhatri News
10-10-2026 నేటిధాత్రి

# పట్టభద్రుల ఓటర్ నమోదు వేగవంతం చేయాలి



## పీసీసీ సభ్యులు పెండెం రామానంద్...

**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యములో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పిలుపునిచ్చారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదుపై ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఎమ్మెల్సీ నర్సంపేట కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ పబ్బతి సతీష్ రెడ్డి, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మెట్టు రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండెం రామానంద్ మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రైవేట్ ఉపాధ్యాయులు, విద్యావంతులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి



## నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్...

**నర్సంపేట, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మండల అధ్యక్షుడు బొంత రంజిత్ పిలుపునిచ్చారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గురిజాల, లక్నేపల్లి, రామావరం, చిన్న గురిజాల, జీజీఆర్ పల్లి గ్రామాల్లో శుక్రవారం నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాధ్యులకు నియోజకవర్గ, మండల అధ్యక్షులు నియామక పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో పార్టీని ప్రతి గ్రామంలో పటిష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, ప్రజా పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపునకు, అలాగే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.నూతన గ్రామ కమిటీల వివరాలు:గురిజాల: అధ్యక్షుడు - మంచిగా శ్రావణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ - నర్రా హరీష్, ఉపాధ్యక్షుడు - ఎడ్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి - అల్లి హేమంత్, మీడియా కోఆర్డినేటర్ - సమ్మెట మోహన్.లక్నేపల్లి: అధ్యక్షుడు - గొట్టపర్తి శ్రవణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ - లింగాల వీరన్న, ఉపాధ్యక్షుడు - ఎండి ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి - లక్కాకుల సాయి, మీడియా కోఆర్డినేటర్ - తూర్పాటి మునేందర్.రామావరం: అధ్యక్షుడు - నకిరబోయిన ఉదయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ - నాన్ విజయ్, ఉపాధ్యక్షుడు - ఆరెపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి - ఆరెపల్లి రఘు, మీడియా కోఆర్డినేటర్ - జినుకల పవన్ కుమార్.చిన్న గురిజాల: అధ్యక్షుడు - మిట్టపల్లి అనిల్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ - సొల్లంకి వినయ్, ఉపాధ్యక్షుడు - పుట్ట సతీష్, ప్రధాన కార్యదర్శి - ధారబోయిన ప్రశాంత్, మీడియా కోఆర్డినేటర్ - అమ్మిరెడ్డి రాజు.జీజీఆర్ పల్లి: అధ్యక్షుడు - కత్తుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ - దగ్గల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు - ఇంజపెల్లి నాగరాజ్, ప్రధాన కార్యదర్శి - మంద వెంకటేష్. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, నాయకులు సిరుపురం నరసయ్య, గజ్జి రాజు, దౌడు భాస్కర్, సొసైటీ చైర్మన్ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సాంబలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో వైభవంగా 'బతుకమ్మ' ముందస్తు వేడుకలు!



**మహబూబాబాద్, నేటిధాత్రి:** చిన్న ముప్పారం గ్రామంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం ప్రీ-ఫెస్టివల్ (ముందస్తు) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది, సాంప్రదాయ దుస్తుల్లో హాజరై ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాలేరు శ్రీను మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, విద్యార్థులు మన మూలాలను, పండుగల విశిష్టతను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఉమ్మగాని హరిప్రసాద్ మాట్లాడుతూ, పూల పండుగ అయిన బతుకమ్మ మనకు ప్రకృతిపై ప్రేమను, సమాజంలో ఐక్యతను నేర్పుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రసాయన శాస్త్రంలో ముదిరెడ్డి రామిరెడ్డికి పీహెచ్.డీ.



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రామిరెడ్డి ముదిరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కొత్త ఆల్ఫా గ్లూకోసిడేస్ నిరోధకాలుగా బెంజిసోక్సాజోల్, సిన్నమోహైడ్రాజైడ్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధ మూల్యాంకనం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రామిరెడ్డి డాక్టరేట్ పరిశోధన, సంభావ్య మధుమేహ నిరోధక ఏజెంట్లుగా కొత్త బెంజిసోక్సజోల్-ట్రైజోల్, సిన్నమోహైడ్రజైడ్ ఉత్పన్నాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. సంశ్లేషణ చేసిన సమ్మేళనాలు ఆశాజనకమైన ఆల్ఫా-గ్లూకోసిడేస్ నిరోధక క్రియాశీలతను ప్రదర్శించాయని, వీటిలో అనేక అభ్యర్థులు ప్రామాణిక ఔషధమైన అకార్బోస్ కంటే గణనీయంగా బలమైన క్రియాశీలతను కనబరిచాయన్నారు. మాలిక్యులర్ డాకింగ్, ఇన్-సిలికో ADME/Tox అధ్యయనాలు వాటి అనుకూలమైన బంధన పరస్పర చర్యలు, ఫార్మకోకైనటిక్ లక్షణాలు, ఔషధ వంటి లక్షణాలను మరింత బలపరిచనట్టు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు, మధుమేహ నిర్వహణకు చికిత్సా అభ్యర్థులుగా ఈ నూతన మాలిక్యులర్ స్కాఫోల్డ్ లను మరింత అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయని వివరించారు.డాక్టర్ రామిరెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ రాంబాబును కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బి. శ్రీదేవి అధ్యక్షతన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన పండుగల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీదేవి అధ్యక్షత వహించగా, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. యుగశీదర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించబడ్డాయి. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# హెచ్ఐవీ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

## అవగాహన కోసం బైక్ ర్యాలీ ప్రారంభించిన డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్...




**మంచిర్యాల, నేటిధాత్రి:** హెచ్ఐవీ,ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించి, అపోహలను తొలగించడంతో పాటు బాధితుల పట్ల వివక్షను రూపుమాపి, హెచ్ఐవీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతో యువతలో చైతన్యం కల్పించేందుకు చేపట్టిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టరేట్ నుంచి ఐబీ చౌరస్తా వరకు ఆయన ప్రారంభించారు. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాకు వచ్చిన కళాజాత బృందాల ద్వారా హెచ్ఐవీ,ఎయిడ్స్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. ప్రజల్లో,ముఖ్యంగా యువతలో హెచ్ఐవీపై ఉన్న అపోహలను తొలగించడం, బాధితుల పట్ల వివక్షను తగ్గించడం,వారికి అండగా నిలవడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సురక్షిత జీవన విధానాలు,ముందస్తు పరీక్షల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 2,832 హెచ్ఐవీ కేసులు నమోదైనట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన చికిత్సతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. హెచ్ఐవీ నియంత్రణకు సంబంధించి 95-95-95 లక్ష్యాల సాధనలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని వెల్లడించారు. జిల్లాలో నమోదైన హెచ్ఐవీ బాధితులు ఆదిలాబాద్‌లోని డ్రీమ్స్ ప్రభుత్వ ఆసుపత్రి,రామగుండం కేంద్రాల్లో యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. సకాలంలో చికిత్స తీసుకోవడం,వైద్యుల సూచనలు పాటించడం ద్వారా శరీరంలో వైరస్ పరిమాణాన్ని (వైరల్ లోడ్) నియంత్రించవచ్చని డీఎంహెచ్ఓ వివరించారు. వైరల్ లోడ్ గుర్తించలేని స్థాయికి తగ్గి, అదే స్థాయిలో కొనసాగినప్పుడు లైంగిక సంపర్కం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తి చెందదని వైద్యపరంగా నిర్ధారించబడిందని తెలిపారు. హెచ్ఐవీ నియంత్రణలో యువత పాత్ర ఎంతో కీలకమని,భవిష్యత్తు తరాలను ఈ వైరస్ బారిన పడకుండా రక్షించేందుకు యువత చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవీ రహిత మంచిర్యాల జిల్లా నిర్మాణం కోసం వైద్య ఆరోగ్యశాఖతో పాటు ప్రజలందరూ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. బాధితులను వివక్షతో కాకుండా మానవత్వంతో చూడాలని,వారికి సామాజికంగా అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, హెచ్ఐవీ కోఆర్డినేటర్ నీలిమ,వైద్య బృందం సభ్యులు కాకిరాల వెంకటేశ్వర్లు,ధూప్ సింగ్,రషీద్, ఆర్.ఎస్. పద్మ,సురేందర్, శ్రీనివాస్,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్నేహ ఎన్జీఓ సభ్యులు, ఐసీటీసీ కౌన్సిలర్లు,దిశా సభ్యులు సంతోష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థి - ఐదవ స్థానం కైవసం

▶▶ ఛత్తీస్‌గఢ్ లోని భిలాయిలో జరిగిన జాతీయ పోటీల్లో ప్రతిభ - మోడల్ స్కూల్ విద్యార్థి పాండవుల వైశాల్ కు అభినందనలు వెల్లువ...



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ విద్యార్థి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు. కొరికిశాల మోడల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి పాండవుల వైశాల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో జాతీయ స్థాయిలో ఐదవ స్థానం సాధించాడు. ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భిలాయిలో జరిగిన జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో వైశాల్ అద్భుత ప్రదర్శనతో ఐదవ స్థానంలో నిలిచి తన సత్తా చాటాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తాళ్లపెల్లి రాకేష్, పీఈటీ నేర్పటి అజయ్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసిన గుత్తికొండ వేములపల్లి సాంబయ్య టీచర్ ప్రోత్సాహంతోనే వైశాల్ ఈ స్థాయికి చేరుకున్నాడని ప్రిన్సిపల్ తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలతో ముంచెత్తారు.

# ఆ కారణంగా నన్ను విధుల్లోంచి తొలగించారని ధర్నా

## మార్కెట్ కంప్యూటర్ ఆపరేటర్ ఏర్పుల కుమారస్వామి...



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం వ్యవసాయం మార్కెట్లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఏర్పుల కుమారస్వామిని ఆ కారణంగా తొలగించారని బీఆర్ఎస్ పార్టీ మార్కెట్ గేటు ఎదుట రాస్తారోకో నిర్వహించారు. కంప్యూటర్ ఆపరేటర్ ఏర్పుల కుమారస్వామికి మద్దతుగా పార్టీ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తన భార్య సునీత ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున ఉప్పరపల్లి గ్రామ సర్పంచిగా విజయం సాధించినట్లు తెలిపారు. తన భార్య విజయం సాధించడంతో వ్యవసాయ మార్కెట్ లో విధులు నిర్వహించకుండా తీసుకోలేదని తెలిపారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆ కారణంగా తనను విధుల్లోకి తీసుకోకుండా జాప్యం చేస్తూ నాలుగు లక్షలు ఇస్తేనే విధుల్లోకి తీసుకుంటానని షరతు పెట్టినట్లు కంప్యూటర్ ఆపరేటర్ ఏర్పుల కుమారస్వామి ఆరోపించారు. స్థానికంగా రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి వందల కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నప్పటికీ ఇక్కడి నాయకులు మాత్రం ఇలాంటి అక్రమాలు చేస్తూ ఆయనకు పెద్ద పేరును తీసుకువస్తున్నారని తెలిపారు. తన స్థానంలో ఉప్పరపల్లి గ్రామంలో తన భార్యతో ఓటమిపాలైన బండారు గోపమ్మ, దయాకర్ ల కుమారుడిని నియమిస్తున్నారని ఆరోపించారు. రాస్తారోకోతో ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పోలీసులు వచ్చి సముదాయించి ఆందోళన చేశారు.

# కందులకు మద్దతు ధరకు మించి అధిక ధర



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో కందులకు మద్దతు ధర కంటే ఎక్కువ రేటు లభించి, మంచి లాభాలు రావడం రైతుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతుంది. కందులకు రికార్డు ధర: రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం మార్కెట్లో కందుల 'ఘుమఘుమలు': మద్దతు ధరను మించి అధిక ధరతో రైతులకు లబ్ధి. ఈ ఏడాది వ్యవసాయ మార్కెట్లో కందులకు ఊహించిన దానికంటే అదనంగా భద్రకాళి ట్రేడర్స్ కద్దులకు 9999 రూపాయలు అత్యధిక ధర పలకగా జైశ్రీరామ్ వడ్లకు 4639 మంచి ధర లభిస్తుండటంతో కంది, వడ్ల, రైతులు వెలిమినేటి రవీందర్ నారాయణపురం గ్రామం రైతు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ మార్కెట్లో నాణ్యమైన కందులకు గిరాకీ పెరగడంతో వ్యాపారులు పోటీపడి కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధరతో పోలిస్తే క్వింటాకు గణనీయమైన ధర లభించడం వల్ల పెట్టుబడి వ్యయం పోను రైతులకు మంచి లాభాలు సమకూరుతున్నాయి. ప్రభుత్వం మద్దతు కేంద్రాలతో పాటు మార్కెట్ యార్డుల్లో పోటీ వాతావరణం ఉండటమే ఈ ధరల పెరుగుదలకు కారణమని అధికారులు తెలిపారు. 2. రైతులు, అధికారులకు ఉండాల్సిన అవగాహన మార్కెట్లో అధిక ధరలు లభించినప్పుడు రైతులు మరియు వ్యవసాయ రంగానికి లభించే కీలక అవగాహన అంశాలు నాణ్యతా ప్రమాణాలు ధాన్యంలో తేమ శాతం సరిగ్గా ఉంచడం, కలుపు గింజలు లేదా మట్టి లేకుండా శుభ్రం చేయడం వల్ల ప్రీమియం ధర (అత్యధిక ధర) పొందే అవకాశం పెరుగుతుంది. మార్కెట్ పోకడల మద్దతు ధర ఎం ఎస్ పి మరియు ఓపెన్ మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసాన్ని ఎప్పటికప్పుడు గమనించి, లభించే గరిష్ఠ ధరకు అమ్ముకోవాలనే స్పష్టత వస్తుంది. పంట మార్పిడి ప్రోత్సాహం కంది లాంటి పప్పుధాన్యాల సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా, మార్కెట్లో డిమాండ్ ఉన్నందున రైతుల మంచి లాభాలు గడించవచ్చని ఆశిద్దాం.

# కోదాడ బాలుర పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**కోదాడ, నేటిధాత్రి:** స్థానిక సీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం దసరా నవరాత్రులు, బతుకమ్మ సంబరాలను ముందస్తుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు నవదుర్గల తొమ్మిది మంది అమ్మవార్ల వేషధారణలో మెరిసిపోయారు. రంగురంగుల పూలతో ఆకర్షణయంగా బతుకమ్మలను అమర్చి, సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ మార్కండేయ, లింగయ్య, వీర బ్రహ్మచారి, వేణు కుమార్, ఎస్.కె ఖజామీయా, శ్రీనివాసరావు, సిద్ధిక్ మనోహర్, రవికుమార్, బడుగుల సైదులు, ఉపాధ్యాయులు పద్మ, ఇందిరా, కళ్యాణి, హేమలత, కనకమ్మ, రమాదేవి, పద్మావతి, సరిత మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంప్రదాయాల సోయగం.. సంబరాల బతుకమ్మ!

## శ్రీ వివేకవర్ధిని పాఠశాలల్లో అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌తో పాటు మహమ్మూద్‌పట్నం శివారులోని శ్రీ వివేకవర్ధిని రెసిడెన్షియల్ క్యాంపస్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకొచ్చారు. ఆటపాటలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో పాఠశాల ప్రాంగణాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహం, పూల బతుకమ్మల అందాలతో వేడుకలు కన్నులపండువగా సాగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధించడం, పూలను పూజించడం, చెరువులు, నీటి వనరుల ప్రాధాన్యాన్ని గుర్తించడం ఈ పండుగలోని అంతరార్థమని వివరించారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజూ ప్రత్యేకమైన నైవేద్యాలు, ఆచారాలు ఉంటాయని, ప్రతి ఆచారం వెనుక ఆరోగ్యం, ప్రకృతి పరిరక్షణ, సామాజిక ఐక్యతకు సంబంధించిన విశిష్టత ఉందని తెలిపారు. మహిళలు, యువతులు, చిన్నారులు కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడటం మన సంస్కృతిలోని ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు వాటిని భావితరాలకు అందించవచ్చని అన్నారు. అనంతరం రెండు క్యాంపస్‌లలో ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు, రావణ దహన కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ - ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపిన వార్డ్ సభ్యులు అర్షం మహేష్

▶▶ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ - మహిళలంతా ఐక్యంగా వేడుకల్లో పాల్గొనాలి - అర్షం మహేష్ పిలుపు...



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు అర్షం మహేష్ ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో వైభవంగా జరుపుకునే ఈ పూల పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయానికి నిదర్శనమన్నారు. పూలను అందంగా పేర్చి, బతుకమ్మను కొలుస్తూ ఆడబిడ్డలు చేసే సంబరాలు చూసేందుకు రెండు కళ్లు చాలవన్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మండలంలోని మహిళలందరూ కుల, మత, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పండుగ తెలంగాణ జాతి ఐక్యతకు చిహ్నమని, మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అర్షం మహేష్ తెలిపారు.

# నాడు శకుని పాచిక... నేడు జ్ఞానేష్ కుమార్ స్టాంపు

▶▶ దేశంలో ఓట్ల గల్లంతుకు కుట్ర...

▶▶ కాంగ్రెస్ జిల్లా నాయకులు మేరుగు సురేష్ గౌడ్ ధ్వజం...



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేరుగు సురేష్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న "నాడు శకుని - నేడు జ్ఞానేష్ కుమార్" ఫోటోను ఉద్దేశించి ఆయన శుక్రవారం మాట్లాడారు. నాడు మహాభారతంలో శకుని మాయా జూదంలో మోసం, కుట్ర, అధికారం అనే పాచికలతో పాండవులను ఓడించాడని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అధికారి జ్ఞానేష్ కుమార్ ద్వారా ఓటర్ లిస్టులో నుండి లక్షలాది మంది బలహీన వర్గాల, మైనారిటీల ఓట్లను ఐజూజుజు చేస్తూ అదే తరహా కుట్రకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా వెన్నుపోటు పొడిచి అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని మేరుగు సురేష్ గౌడ్ అన్నారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించి, తొలగించిన ఓట్లపై పూర్తి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జ్ఞాన్ ఓక్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

▶▶రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం...




**పాటన్‌చేరు, నేటిధాత్రి:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో గల జ్ఞాన్ ఓక్ పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిలుగా హాజరై మహిళలతో కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడారు.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పేలా కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు

# సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత, జవాబుదారితనం కీలకం

▶▶నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందించాలి: రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందిస్తూ, అధికారుల్లో జవాబుదారితనాన్ని బలోపేతం చేసేలా సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సూచించారు.ప్రజలకు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చట్ట నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అందించాలని అధికారులకు స్పష్టం చేశారు.సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రజలకు సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల పనితీరులో జవాబుదారితనం పెరుగుతాయని పేర్కొన్నారు.

▶▶**చట్టం దుర్వినియోగం కాకుండా చూడాలి....** సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు,పౌర సమాజంపై ఉందని గవర్నర్ తెలిపారు.చట్టంలోని నిబంధనలను పాటిస్తూ సమాచార దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానాలు అందించాలని సూచించారు.జిల్లా స్థాయిలో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,పారదర్శకమైన సేవలు అందించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా,పారదర్శకంగా అమలు చేస్తూ,ప్రజలకు చట్టబద్ధంగా అందించాల్సిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖల్లో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు సమాచారం సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టంపై అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.



▶▶**'సమాచార దర్పణం' బ్రోచర్ ఆవిష్కరణ....** రాష్ట్ర సమాచార కమిషన్ అందిస్తున్న సేవలు,సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన వివరాలతో రూపొందించిన 'సమాచార దర్పణం' బ్రోచర్‌ను కార్యక్రమంలో ఆవిష్కరించారు.రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య,వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే,వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు,మొదటి అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న ముందస్తు బతుకమ్మ వేడుకలు



**నడిగూడెం, నేటిధాత్రి:** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి వివిధ ఆకృతుల్లో రంగురంగుల పువ్వులతో విద్యార్థులు ఉల్లాసంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ ప్రిన్సిపాల్ బుస సులోచన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ బోనాలు గుర్తింపు తెచ్చాయని విద్యార్థులకు 9 రోజులు నిర్వహించే బతకమ్మ ప్రాసస్త్యాన్ని వివరించారు. విద్యార్థులు స్వయంగా 100కు పైగా బతుకమ్మలను పేర్చి సందడి చేశారు అనంతరం స్థానిక చౌదరి చెరువు లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి రజియా భవాని జ్యోతి,మల్లిక , విజయ స్వప్న నాగమణి రాంబాబు సైదులు నాగరాజు సిరాజ్ పాల్గొన్నారు

# చిత్రపురి కాలనీలో అక్రమాలపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలి

▶▶మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెంటనే చిత్రపురి కాలనీలో అక్రమాలపై స్పందించాలి...

▶▶కాలనీలో మిగిలిన 4 ఎకరాల భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలి...

▶▶టీఆర్ఎస్ చీఫ్ తో చిత్రపురి కాలనీ సాధన సమితి నాయకుల భేటీ...

▶▶తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత....



**హైదరాబాద్, నేటిధాత్రి:** చిత్రపురి కాలనీ సోసైటీ లో అవినీతి, అక్రమాలపై సీబీఐ, ఈడీ తో విచారణ జరిపించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఉన్న అనిల్ అనే వ్యక్తి.. సోసైటీలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. ఒకే వ్యక్తి ఇంత అవినీతికి పాల్పడటానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని మంత్రుల సహకారం ఉందని చెప్పారు. అనిల్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెప్పి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. చిత్రపురి కాలనీ సాధన సమితి నాయకులతో కలిసి శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఫిల్మ్ ఫెడరేషన్ లోని అన్ని విభాగాలను చెరబట్టిన అనిల్.. ఇప్పటికీ చిత్రపురి కాలనీలో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సినీ కార్మికులకు మేలు చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నటుడు ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీకి 1994 లో 67 ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. వాటిలో కార్మికులకు ఇళ్లను కేటాయించే విషయానికి సంబంధించి బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని చెప్పారు. అప్పటి మంత్రుల సహకారంతో అవినీతికి పాల్పడిన అనిల్... ఇప్పుడు కాలనీలో మిగిలి ఉన్న 4 ఎకరాల భూమిపై కన్నేశారన్నారు. కో ఆపరేటివ్ సోసైటీ రూల్స్ ను తుంగలో తొక్కి ఆ భూమిని మార్టిగేజ్ పెట్టి రూ. 19 కోట్లు తీసుకున్నారన్నారు. తాజాగా ఆ భూముల్లో ఫ్లాట్లు కడుతున్నామంటూ నిసిగ్గుగా ప్రచారం చేసుకుంటున్నారంటున్నారన్నారు. ఇంత బాహాటంగా ఫ్లాట్లు కడుతున్నామంటూ అవినీతికి పాల్పడుతుంటే..కో ఆపరేటివ్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వర్ రావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే ఈ భూమి విషయంలో జోక్యం చేసుకోని ఆ భూమిని పేద సినీ కార్మికులకు ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించాలని కోరారు.

▶▶**అనిల్ ను వెంటనే తొలగించాలి....** ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఉన్న అనిల్ ను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కవిత డిమాండ్ చేశారు. ఫ్లాట్ల విషయంలోనే కాకుండా అక్కడ ఇళ్ల సముదాయాలను బట్టి కూడా రూ. 23, 10 కోట్లు అంటూ వసూళ్లకు పాల్పడ్డారన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ కోసం సోసైటీ వాళ్ల నుంచి 2 లక్షలు వసూలు చేశారని చెప్పారు. మళ్లీ ఆదివారం జరగనున్న సీఎం సభ కోసం మరోసారి 2 లక్షలు కావాలంటూ బెదిరిస్తున్నాడన్నారు. అదే విధంగా తోట రామకృష్ణ అనే సీనియర్ డైరెక్టర్ కు కేటాయించిన ఇల్లును వేరే వాళ్లకు అమ్మారని.. అడిగితే బాధితులను బెదిరిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఆదివారం జరిగే సభలో ముఖ్యమంత్రి పది కోట్ల రూపాయలు కేటాయిస్తారని చెబుతున్నారని దాన్ని అనిల్ కు ఇవ్వవద్దని సూచించారు. ఆయన ద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకం చిత్రపురి కాలనీ వాసులకు లేదని.. ఆ మొత్తాన్ని ఫిల్మ్ ఫెడరేషన్ కార్పొరేషన్ కు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం చిత్రపురి కాలనీ లో భూమి విలువ ఏడు వేల కోట్లు ఉంటుందని..అలాంటి చోట ఒకే వ్యక్తి ఇంత అవినీతి చేస్తుంటే ఎందుకు శిక్ష పడటం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. వెంటనే అనిల్ ను ఫెడరేషన్ అధ్యక్ష పదవి నుంచి తొలగించి అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

▶▶**సినీ పెద్దలు జోక్యం చేసుకోవాలి....** సినీ కార్మికులు ఎంతో కష్టపడి ఇళ్లు కొనుక్కుంటే వారికి అన్యాయం జరుగుతోందని.. ఈ విషయంలో సినీ పెద్దలు చిరంజీవి, పవన్ కళ్యాణ్, సురేష్ బాబు, దిల్ రాజు లాంటి వాళ్లు జోక్యం చేసుకోవాలని కవిత కోరారు. అలాట్ మెంట్ కమిటీ లో ఉన్న కాంగ్రెస్ కు చెందిన పీవీ శ్రీనివాస్ సతీమణికి ఇళ్లు కేటాయించారని చెప్పారు. అలాట్ మెంట్ కమిటీ లో ఉన్న ఆమెకు ఇల్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. అదే కమిటీ లో ఉన్న సుద్దాల అశోక్ తేజ ఈ విషయంలో అక్కడ జరుగుతున్న అవినీతిని బయటకు వచ్చి చెప్పాలని కోరారు. మరో రెండేళ్లలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని..అప్పుడు సినీ కార్మికులకు న్యాయం చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. చిత్రపురి కాలనీ లో జరుగుతున్న అన్యాయంపై బాధితులతో కలిసి తాము పోరాటం చేస్తామన్నారు. కవితను కలిసిన వారిలో చిత్రపురి కాలనీ సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, సుదీర్ కలగర, రవీంద్ర నాథ్ ఠాగూర్, తోట హరిత, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్లపల్లి ఎస్ వి విద్యాలయంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

▶▶బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు మోరే రవీందర్ రెడ్డి దంపతులు



**మొగులపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగులపల్లి మండలం పర్లపల్లి గ్రామంలోని ఎస్.వి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోరే రవీందర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను పేర్చారు. బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బతుకమ్మ చుట్టూ వలయాకారంగా నిలబడి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని, భావితరాలకు మన సంస్కృతిని అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు



**నడిగూడెం, నేటిధాత్రి:** విద్యార్థులు అందరూ రకరకాల పూల తోటి బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి బతుకమ్మల నందు గౌరమ్మ లను నిలిపి, బతుకమ్మ పాటలకు ఆకర్షణీయంగా నృత్యాలను చేస్తూ అలరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామండ్ల గోపయ్య, సహ ఉపాధ్యాయులు బండ్ల ఏడుకొండలు విద్యార్థులతో కలిసి సంతోషంగా బతుకమ్మ సంబరాలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం జరిగింది. తీరక్క పూలతో బతకమ్మలను సహజసిద్ధంగా పూసిన పూలతో బతుకమ్మలను తయారు చేయడం ఆ పూలతో తయారైన గౌరమ్మకు పూజలు చేయడం మన సంస్కృతికి గొప్ప వరం అని వివరించడం జరిగింది. ఈ రోజుల్లో ప్రతి వేడుకలలో ఎక్కడ చూసినా కృత్రిమ రసాయనాలతో పర్యావరణం హాని కలిగిస్తున్నారు. ఎటువంటి కృత్రిమమైన వాటిని వాడకుండా కేవలం సహజ సిద్ధంగా పూసే పువ్వులను వినియోగిస్తూ ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ యొక్క గొప్పతనం అని సహ ఉపాధ్యాయులు బండ్ల ఏడుకొండలు పేర్కొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం



▶▶విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

▶▶సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్...

**గణపురం, నేటిధాత్రి:** గణపురంహోరాష్ట్రంలోని విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు.ఇందులో భాగంగా శుక్రవారం గణపురంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించి బతుకమ్మ వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రత, విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మధ్యాహ్న భోజన పథకం దోహదపడుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు

# సేవా సంకల్ప్ అభియాన్‌తో విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకతకు ప్రోత్సాహం

▶▶పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో భారత్ రంగోలి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా పుణపూరు మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో మండల కన్వీనర్ మంద మహేష్ అధ్యక్షతన భారత్ రంగోలి, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే మండల ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు, జిల్లా కార్యదర్శి జట్టబోయిన సాంబయ్య, బీజేవైఎం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఉడుత నాగరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, హాజరైనారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎరుకల గణపతి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారిలో ఆత్మవిశ్వాసం, జాతీయ భావాలను పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు తమ ప్రతిభను విద్యా రంగంతో పాటు సామాజిక సేవలోనూ ప్రదర్శిస్తూ, భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాదాసు మొగిలి వార్డు సభ్యులు ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రమేష్ సీనియర్ నాయకులు సోమ దామోదర్ బీజేవైఎం కన్వీనర్ భాష వేణి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో ఘనంగాప్రీ-బతుకమ్మ వేడుకలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్, లో శుక్రవారం ప్రీ-బతుకమ్మ వేడుకలను ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పాఠశాలకు తీసుకువచ్చారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి మధురమైన పాటలు, ఆనందోత్సాహాలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వైభవం ఈ వేడుకల్లో ప్రతిబింబించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. కృష్ణ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, ప్రకృతితో దానికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఈ పండుగ పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనను పెంపొందిస్తుందని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేస్తుందని తెలిపారు. మన ఆరోగ్యం, శ్రేయస్సు, భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ పి. శివశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ గొప్పసాంస్కృతికవారసత్వాన్నిసంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి విలువలను భావితరాలకు అందించాలని సూచించారు.పాఠశాల డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్ రెడ్డి మాట్లాడుతూ, పండుగలు మన జీవితాల్లో క్రమశిక్షణ, ఆరోగ్య స్పృహ, ఐకమత్యం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. సంప్రదాయ పండుగల వేడుకలు కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, మనుషుల మధ్య ఆప్యాయత, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు సుష్మ, సరిత, రాధిక, గీత, సుప్రియ, సోనీ, సుమలత, బిందు, వరలక్ష్మి, శ్రావంతి, స్వప్న, శ్వేత పాల్గొన్నారు. తల్లిదండ్రులు కూడా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వివిధ రకాల రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వేడుకలు కనులపండువగా సాగాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, తెలంగాణ సంస్కృతి మరియు సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించారు.తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, విద్యార్థుల్లో సంప్రదాయవిలువలనుపెంపొందించడానికి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ చేస్తున్న కృషికి ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయి. ఆనందోత్సాహాల మధ్య ప్రీ-బతుకమ్మ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# బిట్స్ స్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



ముందస్తు దసరా వేడుకల్లో విద్యార్థినుల సందడి

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని బిట్స్ స్కూల్‌లో చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ప్రోత్సాహంతో బతుకమ్మ పండుగ,ముందస్తు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.బతుకమ్మ పాటలు,ఆటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఉపాధ్యాయులు సైతం వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు.విద్యార్థులు మన పండుగల విశిష్టతను తెలుసుకొని,సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ వాటి గొప్పతనాన్ని భావితరాలకు చాటాలని సూచించారు.ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యతాభావాన్ని, సాంస్కృతిక విలువల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.విద్యార్థులు,ఉపాధ్యాయుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

# పరకాల ఏరియా ఆసుపత్రిలో తొలి శస్త్రచికిత్స

100 పడకల నూతన భవనంలో ఆపరేషన్ థియేటర్ సేవలు ప్రారంభం



**పరకాల, నేటిధాత్రి:** పరకాల ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 100 పడకల భవనంలోని ఆపరేషన్ థియేటర్‌లో శుక్రవారం తొలి శస్త్రచికిత్స నిర్వహించారు.

అధిక ప్రమాద గర్భధారణకు సంబంధించిన ప్రసవాన్ని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించగా, తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ కృష్ణ పర్యవేక్షణలో ఈ వైద్య సేవలు అందించారు.

ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టులు డాక్టర్ కవిత, డాక్టర్ మనస,అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నారాయణ రెడ్డి, శిశు వైద్య నిపుణులు డాక్టర్ నవీన్‌తో పాటు నర్సింగ్ సూపరింటెండెంట్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు,ఓటీ అసిస్టెంట్లు,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.నూతన భవనంలో ఆపరేషన్ థియేటర్ సేవలు ప్రారంభం కావడంతో పరకాల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్య ధాత్రి



## కాఫీతో గుండెకు రక్ష

మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

## ఆరోగ్యమే మహాభాగ్యం..

### ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

**1. శరీరానికి చలవ:**

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

**2. శక్తినిచ్చే పవర్‌హౌస్:**

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

**3. రోగనిరోధక శక్తి పెంపు:**

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

**4. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

**5. చర్మ సౌందర్య:**

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

**6. మునగాకుతో విటమిన్ సి:**

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

**7. మిరియాలతో మునగాకు:**

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

### మునగ ఆకును ఎలా తీసుకోవాలి?

వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.



పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది

గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

## వెల్లుల్లితో ఎన్ని లాభాలో.. విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠు సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.

### ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది.



కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

### ఔషధంలా తినాలి!

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

### అమృతమే కానీ...

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదిం చలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

– డా. జి వి పూర్ణచందు, 9440172642

## పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

### మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

### సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

### నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News
10-10-2026 నేటిధాత్రి



# దళిత డాక్టర్ డిఎంఅండ్ హెచ్ ఓ

# కావొద్దా!









- నిజాయితీ అధికారి ఆనంద్ మీద నిందలా!
- దళిత వర్గ కులమే ఆనందకు శాపమా!?
- డాక్టర్ ఆనంద్ కుర్చీలో కుదురుగా కూర్చోక ముందే కంప్లైంట్లా?

## డాక్టర్ ఆనంద్ వచ్చి మూడు నెలలు కాకముందే కుట్రలా!?

- మళ్ళీ అగ్రకుల డాక్టరే రావాలా!?
- దళిత డాక్టర్లంటే అంత అలుసా!
- డి ఎం అండ్ హెచ్ ఓ కుర్చీలో కూర్చొని వంద రోజులు కూడా కాలేదు!
- అప్పుడే డాక్టర్ ఆనంద్ మీద నిందలు మొదలు పెట్టారు?
- డాక్టర్ ఆనంద్ వచ్చి మూడు నెలలు కాలేదు?
- అప్పుడే కుట్రలు అగ్రకుల అధికారులు మొదలు పెట్టారు?
- విచారణ అధికారికి విచారణ సమయం లో పదే పదే ఫోన్ చేసిన వాళ్ళు ఎవరు?
- డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఫైళ్ళు ఆనవాళ్లు విచారణ అధికారికి చెప్పిన వారు ఎవరు?
- కార్యాలయం లో ఏ బీరువాలో ఏముందో పదే పదే విచారణ అధికారికి ఫోన్ చేసి చెప్పిందెవరు?
- డాక్టర్ ఆనంద్ ను తప్పించి మళ్ళీ ఆ కుర్చీలోకి రావాలని చూస్తున్నదెవరు?
- కింది స్థాయి అధికారులు కూడా మళ్ళీ ఎవరు రావాలని కోరుకుంటున్నారు!?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్, నేటిధాత్రి:**

సమాజం తీరు మారదా? అగ్ర కుల అహాంకారాలు మారవా? వ్యవస్థలో ఉన్నత విద్యలు చదువుకొని, అగ్ర స్థానంలో వుంటే అగ్ర కులాలు అంగీకరించవా? ఇది ఏ ఒక్క వ్యక్తి సమస్యో కాదు. మన సమాజంలో చాల మంది దళితులు, బడుగులు అనుభవిస్తున్న సందర్భాలే అని చెప్ప క తప్పదు. ముఖ్యంగా ప్రభుత్వంలో కీలక స్థానంలో వున్న వారికి కూడా ఉద్యోగపరమైన ఇబ్బందులు తప్పని సమాజంలో వున్నామా? అంటే రేపటి తరానికి ఏం సందేశాలిస్తున్నట్లు. అగ్ర కులాలకు చెందిన కొంత మంది కిందిస్థాయి కొలువుల్లో వున్నా, పై స్థాయిలో బడుగుల అదికారులు వుంటే అంగీకరించలేరా? భరించలేరా? వారిని ఆ స్థానంలో కూర్చోనివ్వరా? కుట్రలు చేస్తూ వుంటారా? నిందలు వేయడానికి కూడా ముందూ వెనుక ఆలోచించరా? అంటే ఉద్యోగ వ్యవస్థలో ఎంతో మంది బడుగుల అధికారులు ఔననే అంటున్నారు. అలాంటిదే ఈ వాస్తవం. మేడ్చల్ జిల్లాకు ఈ మధ్యనే డిఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ కుర ఆనంద్ బాధ్యతలు చేపట్టారు. ఎంతో కష్టపడి వైద్య విద్యను చదువుకొని ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకొచ్చారు. కాని ఉద్యోగంలో మాత్రం ఆయన వివక్ష ఎదుర్కొంటున్నారు. తాజాగా ఆయన డిఎంఅండ్ హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించి పట్టు పని వంద రోజులు కూడా కాలేదు. కాని ఆయన ఆ కుర్చీలో కూర్చొవడం చాల మంది అగ్ర కుల ఉద్యోలకు నచ్చడం లేదు. ఎలాగైనా డాక్టర్ ఆనంద్‌ను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా మేడ్చల్ నుంచి పంపించేయాలి అప్పుడే కుట్రలు మొదలు పెట్టారు. కొన్ని మీడియాలో ఆయనపై లేని పోని వార్తలు రాయిస్తున్నారు. కట్టు కథలు అల్లేలా వార్తలు రాయిస్తున్నారు. ఒక దళిత వైద్యుడు జిల్లా వైద్యాధికారి కావొద్దా? ఆయన వృత్తిపరమైన అర్హత మేరకు మేడ్చల్‌కు వచ్చినా అగ్ర కులాలకు చెందిన అదే శాఖ ఇతర అదికారులకు నచ్చడం లేదా? డాక్టర్ ఆనంద్ కుదురుగా ముడు నెలలు కూడా కుదురుగా కుర్చీలో కూర్చొకముందే కుట్రలు చేయడం మొదలు పెట్టారు. మేడ్చల్ జిల్లా వైద్యాధికారి పోస్టు ఏమైనా అగ్ర కులాలకు రాసిచ్చారా? వస్తే అగ్ర కులానికి చెందిన వైద్యులే ఆ పోస్టులోకి అదికారిగా రావాలా? దళిత వైద్యాకారి ఆ కొలువు చేయొద్దా? నిజానికి డాక్టర్. ఆనంద్‌కు వైద్య శాఖలోనే మంచి పేరుంది. ఎంతో సౌమ్యుడు. వివాద రహితుడు. అలాంటి వైద్యుడు ఆనంద్‌ను కూడా నెగలనీయకుండా చేయాలనుకుంటున్నారు. దళిత వర్గ కులమే ఆయనకు శాపంగా పరిణమించిందా? అదే ఆనంద్ అగ్రకులానికి చెందిన అదికారి అయితే ఆయనపై కుట్రలు చేసేవారా? ప్రజల ప్రాణాలు పోయాల్సిన వైద్యశాఖలో కూడా ఈ అంతరాలు, ఆధిపత్య ధోరణలు అవసరమా? దళిత అధికారులను చూసి అగ్ర కులాధి కారులు ఓర్వలేరన్న సంగతి ఈ ఒక్క శాఖలోనే కాదు? అన్ని శాఖల్లోనూ వుందని అనేక మంది బడుగు అధికారులు, దళిత అదికారులు మొర పెట్టుకున్న సందర్భాలున్నాయి. అగ్ర కులానికి చెందిన వాళ్లు కింది స్థాయి ఉద్యోగులకు వుండే విలువ, గౌరవం అగ్ర స్ధానంలో వున్న దళిత అధికారులకు ఇంకా దక్కపోవడం మన వ్యవస్థలో వున్న దుర్మార్గం. దళిత వర్గానికి చెందిన అధికారులు ఉన్నత స్థాయిలో వుంటే భరించలేరా? ఓర్చుకోలేరా? ఒప్పుకోలేరా? ఉన్నత స్థానంలో వున్న దళిత అదికారులను కిందకు లాగే ప్రయత్నాలు చేస్తూనే వుంటారా? లేని పోనివి సృష్టించి వారిని ఇబ్బందులకు గురి చేస్తారా? దళిత అదికారులను ఉన్నత వర్గ అధికారులు నెగలనీయకుండా చేస్తారా? ఆఖరుకు పగ పట్టినంత పని చేస్తారా? ఇప్పుడు మేడ్చల్ జిల్లా వైద్యాధికారి ఆనంద్ విషయంలో చేస్తున్నదేమిటి? డాక్టర్ ఆనంద్‌ను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్న వారి వెనుకు వున్నది ఎవరు? ఎలాంటి తప్పులు లేకున్నా దళిత అధికారులను అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారు. వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడంలో డాక్టర్ ఆనంద్‌కు మంచి పేరు వుంది. ఆపేరును కూడా చెడగొట్టాలని కొంత మంది చూస్తున్నారు? దళిత వైద్యాధికారి ఆనంద్ అంటే అంత అలుసైపోయిందా? మేడ్చల్ జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏదో జరిగిందని ఎవరో ఆకాశ రామన్న మెయిల్ చేశారని ఆగమేఘాల మీద వైద్య శాఖ రాష్ట్ర ఉన్నతాదికారులు స్పంచారంటేనే అర్ధమౌతోంది. వారిపై కూడా అగ్ర కుల పెత్తనం , ఒత్తిడి ఎంత పనిచేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతంలో ఈ జిల్లాల ఏర్పాటైన నాటి నుంచి జిల్లా వైద్యాధికారులుగా అగ్ర కులానికి చెందిన వైద్యులే బాధ్యతలు నిర్విర్తించారు. గత డిఎంఅండ్‌హెచ్‌వోపై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. అవి మామూలు ఆరోపణలు కాదు. విమర్శలు అసలే కాదు. బాధిత ఆసుపత్రులకు చెందిన నిర్వాహకులు ఆ డిఎంఅండ్‌హెచ్‌వో బెదిరింపులు, అరాచకాలపై వీడియో, ఆడియోలను కూడా విడుదల చేశారు. ఆ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆగడాలను వీడియాల్లో బంధించి మీడియాకు విడుదల చేసేవారు. ఆఖరుకు ఆసుపత్రిలో ఆపరేషన్ జరగాల్సిన సమయంలో పేషెంట్‌ను కూడా బైటకు పంపిచి నిండు గర్భిణి అని కూడా చూడకుండా వైద్యుల మెర వినకుండా ఆసుపత్రులు సీజ్‌చేసిన సందర్భాలు కూడ వున్నాయి. అలా ఆసుపత్రులను వేధించిన వైద్యాధికారుల ఆగడాలను

ఉన్నతాదికారులు కళ్లు మూసుకొని చూశారు. సాక్ష్యాత్తు జిల్లాలోని అనేక మంది వైద్యా శాఖకు చెందిన ఉద్యోగులను కూడా వేదిస్తుంటే వాళ్లు కూడా అప్పటి డిఎంఅండ్ హెచ్‌వో మీద కరపత్రాలు కూడా విడుదల చేశారు. ఉన్నతాదికారులకు అనేక సార్లు పిర్యాధులు చేశారు. ఇక ఆ సమయంలో ఆర్‌ఎంపిల బాధ వర్ణానాతీతం. డిఎంఅండ్‌హెచ్‌వో వేధింపులు భరించలేక క్లినిక్‌లు మూసేసుకున్నారు. ప్రాథమిక చికిత్సలు చేయడం మానేశారు.

ఉపాది కోల్పోయారు. ఎంతోమంది వైద్యులు జిల్లాలో చిన్న చిన్న క్లినిక్‌లు నడుపుకున్న వారు కూడా ఆసుపత్రులు మూసేసుకున్నారు. అలా ఇన్ని వర్గాలను వేధించిన ఆ డిఎంఅండ్ హెచ్‌ఓమీద వందల పిర్యాధులు అందుతుండడంతో ఇక తప్పని పరిస్థితుల్లో పంపించారు. ఆ స్థానంలోకి వచ్చిన డాక్టర్ ఆనంద్‌ను వచ్చిన నాటి నుంచి కొన్ని శక్తులు ఊపిరాడకుండా చేయాలని చూస్తున్నారు. మళ్లీ ఆ స్థానంలో వచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఫైళ్లు మాయమైనట్లు మెయిల్ వచ్చిందని అధికారులు వారంరోజుల్లో ప్రత్యేక విచారణ అధికారిని నియమించారు. విచారణ చేపట్టారు. ఏం జరిగింది? ఎలాంటి పొరపాటు లేదని తేల్చేశారు. అయితే ప్రత్యేక అధికారి విచారణ జరుపుతున్న సమయంలో పదే పదే ఫోన్లు రావడం అక్కడ వున్న వాళ్లు గమనించారు? ఆ అదికారికి పదే పదే పోన్లు చేసి, ఫైళ్ల వివరాలు అందించడం కూడా అందరూ చూశారని అంటున్నారు. ఆసలు ఆ కార్యాయంలో ఏ ఫైళ్లు ఎక్కడుంటాయి? ఏ బీరువాలో వుంటాయన్నది ఫోన్‌లో చెబుతున్న వారి సూచనలు అనుసరించి ఫైళ్లను వెరిఫై చేయడం జరిగింది? అయినా ఎక్కడ ఏ పొరపాటు జరగలేదని ప్రాథమికంగా అందుతున్న సమచారం. అయితే ఇది ఇక్కడితో ఆగేలా కనిపించడం లేదు. అందువల్ల వైద్యశాఖకు చెందిన ఉన్నతాదికారులు దృష్టిపెట్టాల్సిన అవసరం వుంది. వైద్యశాఖకు దళిత నాయకుడు దామోదర రాజనర్సింహమంత్రిగా వున్నారు. ఆశాఖకు ప్రిన్సిపల్ సెక్రెటరీగా దళిత సామాజిక వర్గానికి చెందిన ఉన్నతాదికారి వున్నారు. అయినా మేడ్చల్ జిల్లాలో వైద్యాధికారిగా దళితుడు వుండడం కొంత మంది జీర్ణించుకోవడం లేదు? డాక్టర్ ఆనంద్‌ను అప్రతిష్ట పాలు చేయాలని, అన్యాయానికి గురి చేయాలని చూస్తున్నారు. వైద్యశాఖ ఉన్నతాదికారులు స్పందించపోతే ఒక నిజాయితీ అదికారికి తీరని అన్యాయం జరిగే అవకాశం వుంది??

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999